# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 299 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 299 28-02-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## విషమంగానే కల్తీ పాల బాధితులు

### 11 మందికి వెంటిలెటర్‌పై చికిత్స- మరో నలుగురికి డయాలసిస్



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనలో బాధితుల పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ప్రస్తుతం 15 మంది బాధితులు ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. వారిలో 11 మందికి

- తరువాయి 2లో..

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

### -- కొలీజియం సిఫార్సు



న్యూఢిల్లీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారినిని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని సిఫార్సు చేసింది. ఈ మేరకు ఈ నెల 26న జరిగిన సమావేశంలో కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. 'పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని, ఖాళీ ఏర్పడే తేదీ నుండి ఆ హైకోర్టు ప్రధాన

- తరువాయి 2లో..

## లిక్కర్ కేసులో.. ఆధారాల్లేవ్..

- కేజ్రీవాల్, సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందికి క్లీన్‌చిట్
- సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు
- దర్యాప్తు అధికారిపై విచారణకు ఆదేశం
- కన్నీటి పర్యంతమైన ఢిల్లీ మాజీ సిఎం
- ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేస్తామన్న సిబిఐ



న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అవినీతికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని రౌస్ అవెన్యూ కోర్టు (సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం) ప్రకటించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఆమె ఆడిటర్ బుచ్చిబాబు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి సహా మొత్తం 23 మందిపై నమోదైన కేసులను కొట్టివేసింది. వారందరిని నిర్దోషులుగా ప్రకటించింది. సరైన ఆధారాలే లేకుండానే వీరి పేర్లను కేసులో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణ సందర్భంగా సిబిఐ వ్యవహరించిన తీరును ప్రత్యేక న్యాయమూర్తి జితేంద్రసింగ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఈ మేరకు వెలువరించిన 598 పేజీల తీర్పులో విచారణ ప్రక్రియలో చోటుచేసుకున్న అనేక లోపాలను ఆయన ఎత్తి చూపారు. ఈకేసు విచారణాధికారిపై శాఖ పరమైన దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేయాలని సిబిఐ నిర్ణయించింది.

**విధాన నిర్ణయాలకు అనుమతిస్తే అభియోగాలా...**

విధాన నిర్ణయాలకు అనుమతిచ్చారన్న కారణంతో అవినీతి అభియోగాలు ఎలా మోపుతారని ధర్మాసనం సిబిఐని ప్రశ్నించింది. ఈ కేసులో 18వ నిందితుడిగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముడుపులు స్వీకరించారని చెప్పడానికి ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయిందని కోర్టు పేర్కొంది. సహ నిందితులు,

- తరువాయి 2లో..

## కొత్త సిఎస్‌గా సాయి ప్రసాద్

### నేడు పదవీ బాధ్యతలు స్వీకరణ




అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరు 29వ తేదీన జిఓఆర్టి సంఖ్య 2230 ద్వారా ప్రస్తుత సిఎస్ విజయానంద్ పదవీ కాలాన్ని మూడు మాసాలు అనగా ఈనెల 28వ తేదీ వరకూ పొడిగిస్తూ తదుపరి సిఎస్ గా ప్రస్తుతం జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరియు ఇఓ స్పెషల్ సిఎస్ టు సియంగా ఉన్నసాయి ప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆమేరకు శనివారం ఉ.11.33 గం.లకు ఎపి సచివాలయంలో సాయి ప్రసాద్ నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు. అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు

- తరువాయి 2లో..

## ఈ ఏడాది చివరికి 10 లక్షల ఇళ్లకు పైగా.. గృహ ప్రవేశాలు..

- ఇళ్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి
- గత ప్రభుత్వంలో హౌసింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డవారిని శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి...

- రెండు వాహనాలు ధ్వంసం!
- జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ వాహనాల ధ్వంసం
- నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన నీలాద్రిగా గుర్తింపు
- పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో మానసిక స్థితిపై అనుమానాలు
- ఘటనపై ఐజీ, ఎస్పీల విచారణ.. రాజకీయ కుట్ర కోణంలోనూ దర్యాప్తు



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని రెండు వాహనాలపై దాడి చేసి ధ్వంసం చేయడంతో కార్యాలయ

- తరువాయి 2లో..

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ..

- కుమారుడి వివాహానికి ప్రత్యేక ఆహ్వానం
- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ
- కుమారుడి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేక ఆహ్వానం
- క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం
- మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న వివాహ వేడుక



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా

- తరువాయి 2లో..

## అధికారులే పులిని వదిలారు.. దాన్ని చంపేస్తాం..

- రంపచోడవరం ఏజెన్సీ గిరిజనుల హెచ్చరిక
- ఈ నెల 6న రాజమండ్రి పరిసరాల్లో పట్టుబడ్డ పెద్దపులి
- వారం క్రితం పాపికొండల అభయారణ్యంలో వదిలిన అధికారులు
- ఐదు రోజులుగా బోలగొండ ఫారెస్ట్ పరిధిలో సంచరిస్తున్న పులి
- గత రాత్రి ఆవుదూడపై దాడి చేసిన వైనం
- పులిపై దాడి చేస్తామని హెచ్చరిస్తున్న గిరిజనులు



రంపచోడవరం, ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) పాపికొండల అభయారణ్యంలో వదిలిపెట్టిన 'ఎక్స్‌ప్లోరర్' అనే పెద్దపులి ఇప్పుడు రంపచోడవరం ఏజెన్సీ గ్రామాలను

- తరువాయి 2లో..

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు: బొత్స

- బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ ప్రచారం
- తాను ఆరోగ్యంగా ఉన్నానన్న బొత్స
- రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చానని వెల్లడి



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) తాను ఆరోగ్యంగానే ఉన్నామని, రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి

- తరువాయి 2లో..

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి'కి రూ. 600 కోట్లు

- జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి నీళ్లు
- ప్రాధాన్య క్రమంలో మిగిలిన ప్రాజెక్టులు పూర్తికి కృషి
- అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ 600 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అసెంబ్లీలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ మొత్తంలో 500 కోట్లు పనులకు, మరో 100 కోట్లు భూసేకరణకు కేటాయించినట్లు చెప్పారు. సుజల స్రవంతి తో పాటు, ఉత్తరాంధ్రలో ప్రాధాన్య క్రమంలో మరో 11 ప్రాజెక్టులు గుర్తించి వాటికి మరో

- తరువాయి 2లో..

## గత ప్రభుత్వంలో ఏయూని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు!

### విజిలెన్స్ నివేదిక వచ్చాక మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై కఠినచర్యలు

### శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం: శాసనసభలో మంత్రి లోకేష్

అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో



- తరువాయి 2లో..

## సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

- మండలి ఛైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ
- సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు
- వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) లిఅమరావతి, ఫిబ్రవరి 27:లి ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే


- తరువాయి 2లో..



# మనమిత్రను మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతాం

- ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసే త్వరలో 2.0 ప్రారంభిస్తాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

అమరావతి ఫిబ్రవరి 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రస్తుతం రాష్ట్రంలో మనమిత్ర ద్వారా 943 సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 1.48కోట్ల సేవలు అందించాం. వాట్సాప్ సర్వీసులపై వినియోగదారుల నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటున్నాం. ఏఐ ఇంటిగ్రేషన్ చేసి ఈ యాప్ ను మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ సేవలపై శాసనసభలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ... వాట్సాప్ సేవలవల్ల సమయం ఆదా అవుతోంది. ఎటువంటి ఫీజు లేకుండా సేవలందించడం హర్షణీయం. అయితే యాప్ బాగా స్లోగా ఉండటం వల్ల అందరూ ఉపయోగించుకోలేక పోతున్నారు. ఇతర యాప్ ల మాదిరి ఒకసారి వివరాలు నమోదుచేశాక మళ్లీ చేసే అవసరం లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కూడా ఉపయోగించుకునేలా మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దాలని కోరారు. మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... మనమిత్ర ప్లాట్ ఫాంపై మేం ఎలాంటి డేటా స్టోర్ చేయడం లేదు. వాట్సాప్ అనేది ఒక హైవే. డేటా డిపార్ట్ మెంట్ వద్ద ఉంటుంది. దీనివల్ల ప్రతిసారి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వివిధ విభాగాల్లో ప్రాసెస్ ను డిజిటలైజ్ మాత్రమే చేయడం జరిగింది. ఇప్పుడు ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు అన్ని సేవలు సెల్ ఫోన్ లో ఒక్క బటన్ నొక్కడం ద్వారా ఇంటి ముంగిటకు వస్తున్నాయి. అదే బటన్ ద్వారా ప్రజలకు అవసరమైన పౌరసేవలు, సర్టిఫికెట్లు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన నాకు యువగళం పాదయాత్ర సమయంలో వచ్చింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సింగిల్ ఫోన్ నెంబర్ ద్వారా పెద్దఎత్తున వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఇంకా స్పీడ్ పెంచాలి, వెనువెంటనే రిసీట్ రావాలి, క్యూ ఆర్ కోడ్ సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. సభ్యులు మనమిత్ర యాప్ కు సంబంధించి ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. 90రోజుల యాక్షన్ ప్లాన్ తీసుకొని మనమిత్ర 2.0 ప్రారంభిస్తాం. దీనిపై డోర్ టు డోర్ టు క్యాంపెయిన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

# తల్లిదండ్రులకు ఆయేషా మీరా అవశేషాల అప్పగింత



ఆయేషా మీరా

విజయవాడ: 2007లో హత్యకు గురైన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా అవశేషాలను తల్లిదండ్రులకు అధికారులు అప్పగించారు. నేడు తెనాలిలో ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలుదేరిన ఆయేషా తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని, నేరుగా తెనాలి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తన బిడ్డను అన్యాయంగా చంపేశారని ఆయేషా తల్లి శంషాద్ బేగం ఆరోపించారు. 19 ఏళ్లుగా పోరాటం చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దేవుడే దోషులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నట్లు చెప్పారు.

## విషమంగానే కల్తీ పాల బాధితులు

వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తుండగా, మరో నలుగురికి డయాలసిస్ చేస్తున్నారు. ముగ్గురు చిన్నారులు రుహన్యరుద్రితార్వి, జైక్రిత్, డి రితిక్‌లకు రాజమహేంద్రవరం రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. రెడ్డి అనంతలక్ష్మి, బి అనంతలక్ష్మి, కడలి కృష్ణారావు, ఆర్ సూర్యకుమారి, జి వెంకటలక్ష్మి, జి సూర్యారావు, కె సత్యనారాయణ, సేనాపతి రామలక్ష్మి పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. బండారు వీరలక్ష్మి, పిచ్చుక నాగేశ్వరరావు, జి వెంకటేశ్వరరావు, ఎన్ కొండలరావులకు డయాలసిస్ చేస్తున్నారు. బాధితుల పరిస్థితి మెరుగు పడకపోవడంతో బంధువుల్లో ఆందోళన నెలకొంది. గురువారం తొమ్మిదిమందికి వెంటిలేటర్‌పై చికిత్స అందించగా శుక్రవారం నాటికి మరో ఇద్దరి పరిస్థితి విషమించింది. మరో పక్క కల్తీపాలకు సంబంధించిన శాంపిల్స్ రిపోర్టులు ఇంకా రాలేదు. రిపోర్టులు వస్తే గాని పూర్తి స్థాయిలో వైద్యం అందే పరిస్థితి లేనట్టు తెలుస్తుంది. దీనిపైనే వైద్యులు మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

న్యాయమూర్తిగా ఆమెను నియమించాలని కొలీజియం నిర్ణయించింది’ అని తీర్మానం పేర్కొంది. అయితే ప్రస్తుతం ఆమె ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయి, న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. దాదాపు రెండు నెలల తరువాత, ఏప్రిల్ 25న ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేసినప్పుడు, ఆమె ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. జస్టిస్ లీసా గిల్ ముందస్తు బదిలీ కొలీజియం ప్రకటించిన కొత్త విధానానికి అనుగుణంగా ఉంది. కొత్త విధానం ప్రకారం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి ప్రతిపాదించబడిన న్యాయమూర్తిని ఖాళీ ఏర్పడటానికి రెండు నెలల ముందు బదిలీ చేయొచ్చు. తద్వారా కొత్త ప్రధాన న్యాయమూర్తి అధికారికంగా బాధ్యతలు స్వీకరించే ముందు హైకోర్టు పనితీరు, పరిపాలనా వ్యవహారాలపై న్యాయమూర్తి సుపరిచితుడయ్యేలా చేయడమే దీని ఉద్దేశం.జస్టిస్ లీసా గిల్ పంజాబ్ విశ్వవిద్యాలయంలోని న్యాయ విభాగంలో పూర్వ విద్యార్థి, అక్కడి నుండి బిఎ ఎల్ఎల్‌బి (మూడు సంవత్సరాలు), ఎల్ఎల్ఎం పట్టా పొందారు. ఆమె 1990లో న్యాయవాదిగా చేరి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆమె క్రిమినల్, సివిల్, సర్వీస్, రెవెన్యూ, రాజ్యాంగ విషయాలతో సహా వివిధ రకాల కేసులను వాదించారు. అనేక సంవత్సరాలు చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి, అలాగే కొన్ని బోర్డులు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## లిక్కర్ కేసులో.. ఆధారాల్లేవ్..

సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేజ్రీవాల్‌పై ఆరోపణలు మోపారని, ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని నిరూపించడానికి అవసరమైన ఆధారాలు సమర్పించలేకపోయారని చెప్పింది. మోసం, వంచన ద్వారా అక్రమంగా లాభాన్ని పొందాలని అనుకున్నారని, క్విడ్‌ప్రోకోకు పాల్పడ్డారని సిబిఐ చెప్పిందని, కానీ వాటిని నిరూపించడానికి ఎలాంటి ఆధారాలు చూపలేదని తెలిపింది. ఈ మేరకు సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు న్యాయమూర్తి నిరాకరించారు.

**హడావిడి దర్యాప్తులు.. అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం**

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) అమలు జరుగుతున్న తీరుపై రౌస్ అవెన్యూ కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. హడావిడిగా దర్యాప్తు చేయడం, అరెస్టులకు పూనుకోవడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని తెలిపింది. నేరాన్ని ప్రాథమికంగా నిరూపించక ముందే పిఎంఎల్ఎ కింద అరెస్టులు చేసి, సుదీర్ఘకాలం జైలులో ఉంచడం తగదని న్యాయస్థానం చురకలు అంటించింది. ప్రాథమికంగా నేరం ఏదీ లేకుంటే మనీ లాండరింగ్ కేసు నిలవదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిందంటూ న్యాయం అనేది కేవలం ఊహాగానాల ఆధారంగా నిర్ణయం తీసుకోరాదనీ, సాక్ష్యాలు అవసరమవుతాయని తెలిపింది.

**‘సౌత్ గ్రూప్’ అని ఎలా అంటారు?**

మద్యం కేసులో నిందితులైన కొందరిని వారి ప్రాంతాన్ని బట్టి ‘సౌత్ గ్రూప్’ అని పిలవడమేమిటని న్యాయస్థానం నిలదీసింది. ఇది సరైన పద్ధతి కాదని చెప్పింది. సౌత్ గ్రూప్ అనే పదానికి చట్టంలో ఎక్కడా చోటులేదని గుర్తు చేసింది. నేర నిరూపణకు ప్రాంతం లేదా నిందితులు ఎక్కడి వారు అనే దానితో సంబంధం ఏముంటుందని ప్రశ్నించింది. మిగిలిన నిందితులకు ‘నార్త్ గ్రూప్’ అనే పేరు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించింది. ఇది పక్షపాతంగా కన్పిస్తోందని వ్యాఖ్యానించింది. ప్రాంతాన్ని ఆధారంగా చూసుకొని పిలిస్తే ప్రజలకు, కోర్టుకు తప్పుడు సంకేతం వెళుతుందని అభిప్రాయపడింది. కేసును ఎదుర్కొంటున్న వ్యక్తి చేసిన పని ఏమిటన్నదే ప్రధానం కానీ అతను ఎవరు, ఎక్కడి వాడు అనేది ముఖ్యం కాదని చెప్పింది. జాతి, ప్రాంతం వంటి అంశాలను కేసులోకి లాగడం మంచిది కాదని హితవు పలికింది.

**ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు మళ్లీ నిర్వహించాలి : కేజ్రీవాల్**

తీర్పు వెలువడిన తర్వాత కేజ్రీవాల్ మీడియా ఎదుట భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు. పక్కనే ఉన్న సిసోడియా ఆయనను ఓదార్చారు. ప్రజా జీవితంలో నిజాయితీని మినహా సంపాదించుకున్నది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. కేసు మొత్తం కల్పితమేనని, చివరికి అన్యాయం, తప్పుడు పనులు వీగిపోయాయని చెప్పారు. సత్యమే నిలిచిందని అన్నారు. అధికారం కోసం ప్రభుత్వాలను కూల్చవద్దని ప్రధాని మోడీకి హితవు పలికారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉన్నదని అంటూ ‘ఆప్’ను అంతం చేయడానికి ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కలిసి పెద్ద రాజకీయ కుట్ర పన్నారని విమర్శించారు. ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైలుకు పంపారని, సిఎంగా ఉన్న తనను కూడా వదల్లేదని చెప్పారు. తాను అవినీతిపరుడిని కానని, న్యాయస్థానం కూడా అదే విషయాన్ని చెప్పిందని అన్నారు. ఢిల్లీ శాసనసభకు మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధానికి సవాలు విసిరారు. ఎన్నికలకు మోడీ సిద్ధమా అని ప్రశ్నించారు. ఎన్నికలు నిర్వహిస్తే బిజెపి పది స్థానాలకు మించి గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పారు. కోర్టు తీర్పుపై సిసోడియా కూడా హర్షం వ్యక్తం చేస్తూ ఎప్పటికీ సత్యమే గెలుస్తుందని చెప్పారు. తనను, కేజ్రీవాల్‌ను అవినీతిపరులుగా చిత్రీకరించేందుకు బిజెపి, దాని కనుసన్నల్లో పనిచేస్తున్న దర్యాప్తు సంస్థలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశాయని అన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

**ఏమిటీ లిక్కర్ కుంభకోణం ?**

ఢిల్లీలో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం 2021 నవంబరులో మద్యం పాలసీని రూపొందించింది. దేశ రాజధానిలో మద్యం వ్యాపారాన్ని ప్రక్షాళన చేసి, నియంత్రించాలన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని తీసుకొచ్చింది. మద్యం విధానం అమలులోకి వచ్చిన కొన్ని నెలల తర్వాత బిజెపి వివాదాన్ని రేపింది. ఆప్ ప్రభుత్వం తన ఖజానాను నింపుకునేందుకు మద్యం మాఫియాతో కుమ్మక్కయిందని ఆరోపించింది. 2022లో ఈ విధానాన్ని రద్దు చేశారు. అదే సంవత్సరం జూలైలో లెఫ్టినెంట్ గవర్నర్ వినరుకుమార్ సక్సేనాకు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేసు పెట్టారు. విధాన రూపకల్పనలో అనేక లోపాలు, లొసుగులు ఉన్నాయని అందులో పేర్కొన్నారు.

## కొత్త సిఎస్‌గా సాయి ప్రసాద్

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు. అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు.అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2025 జనవరి నుండి అదే హోదాలో పనిచేస్తూ సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగాను పని చేస్తున్నసాయి ప్రసాద్ శనవారం నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఈ ఏడాది చివరికి 10 లక్షల ఇళ్లకు పైగా.. గృహ ప్రవేశాలు..

చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే సుమారు 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేపట్టామని... మొత్తంగా ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ శాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... “గత పాలకులు గృహ నిర్మాణం రంగంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక విధానాన్ని కూడా అస్తవ్యస్తం చేసి అవినీతికి పాల్పడ్డారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన వారిని చట్టపరంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో 2.20 లక్షల కుటుంబాలకు ఇంటి జాగాలు లేవు. వారందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఉచితంగా కేటాయిస్తాం. అందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నాం. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను రాయచోటి నుంచి ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాదిలోగా దాదాపు 3 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయిస్తాం. జూన్‌కు 2.26 లక్షలు, సెప్టెంబరులో 2.10 లక్షల ఇళ్లకు కూడా గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాయి. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే దీనిపై కార్యాచరణ చేపడతాం. 2029లోగా పేదలందరికీ ఇళ్లు కట్టించటంతో పాటు ఉచితంగా ఇంటి స్థలాలు కూడా ఇస్తాం” అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఏఐ సేవలు**

“అగ్రిటెక్‌తో పాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంట్రిబ్యూట్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది. రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌కు బడ్జెట్ కేటాయింపులు భారీగా చేశాం. రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69 వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025-26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకుని రూ.20 వేలు ఇస్తున్నాం. 47 లక్షల మంది రైతులకు 2 విడతల్లో రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. రూ.310 కోట్లు పంట నష్టం సొమ్మును చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లల్లోనూ పారదర్శకత పాటిస్తూ 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నాం. రూ.10,816 కోట్ల మేర రైతులకు నేరుగా చెల్లించాం. గత ప్రభుత్వం రైతులకు పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లు మేమే చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఏఐ ఆధారిత సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువస్తాం” అని సీఎం వెల్లడించారు.

**లిఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులులి**

“ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి రూ.14,230 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 8,168 గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వస్తున్నాయి. దాన్ని 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక చేపట్టామని, ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులతో కలిపి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 విద్యుత్ అందిస్తూ ఏపీని ఆక్వా కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్లు పెరుగుదల కనిపించింది. రాష్ట్రంలో సగటు 7.31 మీటర్లు మేర భూగర్భ జలాలు ఉన్నాయి. భూ గర్భ జలాలు పెరగడంతో రూ.95 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది. 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణ కూడా జరిగింది. రూ.1,634 కోట్ల జీఎస్డీపీ వృద్ధి చెందింది. ఈ యజ్ఞంలో సాగునీటి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తాం. కౌలు రైతులను కూడా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నాం’ అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి...

ఆవరణలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం విజయవాడ నుంచి ఆటోలో వచ్చిన సదరు వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి ప్రవేశించాడు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) గదిలోకి వెళ్లి సుమారు పావుగంట సేపు అక్కడే గడిపాడు. భద్రతా సిబ్బంది అతడిని ప్రశ్నించడంతో వాగ్వాదానికి దిగి, వారిని తోసివేశాడు. అనంతరం అక్కడే ఉన్న ఒక కర్రను తీసుకుని కాన్వాయ్‌లోని వాహనాల అద్దాలను పగులగొట్టాడు. వెంటనే అప్రమత్తమైన జనసేన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. అయితే, విచారణ సమయంలో అతడు పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో, అతడికి మతిస్థిమితం సరిగా లేదేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిని స్వయంగా విచారించారు. కేవలం మానసిక స్థితి కారణంగానే దాడి చేశాడా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర దాగి ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే కార్యాలయం వద్ద డ్రోన్ సంచారం కలకలం రేపిన నేపథ్యంలో, తాజా ఘటనతో జనసేన శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ..

ఆహ్వానించారు. భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.

## అధికారులే పులిని వదిలారు.. దాన్ని చంపేస్తాం..

వణికిస్తోంది. అడవి నుంచి పులి గ్రామాల వైపు వస్తుండటంతో తమ ప్రాణాలకు రక్షణ లేదంటూ గిరిజనులు యుద్ధానికి సిద్ధమవుతున్నారు. అధికారులే కావాలని పులిని తమ గ్రామాలపైకి వదిలారని ఆగ్రహిస్తున్నారు. విల్లులు-బాణాలతో పులిపై ఎదురుదాడికి దిగుతామని ఆదివాసీలు హెచ్చరిస్తుండటంతో మన్యంలో హైటెన్షన్ నెలకొంది. ఈ నెల 6న రాజమండ్రి పరిసరాల్లో పట్టుబడ్డ ఈ పెద్దపులికి ‘ఎక్స్‌ప్లోరర్’ అని నామకరణం చేసి, వారం క్రితం పాపికొండల అభయారణ్యంలో అటవీ శాఖ అధికారులు విడిచిపెట్టారు. అయితే, గత ఐదు రోజులుగా ఇది బోలగొండ ఫారెస్ట్ పరిధిలోని రంప, మద్రవాడ, పెద్ద గొండ గ్రామాలకు సమీపంలోనే సంచరిస్తోంది. గత రాత్రి ఒక ఆవుదూడపై దాడి చేయడంతో గిరిజనుల సహనం నశించింది. ప్రస్తుతం అడవిలో జీడిపిక్కలు సేకరించే కీలక సమయం కావడంతో పులి భయం కారణంగా గిరిజనులు అటవీ ప్రాంతంలోకి వెళ్లలేకపోతున్నారు. దీనివల్ల తమ ఫలసాయాన్ని కోల్పోతున్నామని, ఇప్పటికే అనేక సమస్యలతో ఉన్న తమపైకి పులిని తెచ్చిపెట్టడమేంటని వారు నిలదీస్తున్నారు. “అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మా గ్రామాలపైకి పులిని వదిలారు. మా ప్రాణాలు కాపాడుకోవడానికి మా దగ్గర ఉన్న బాణాలతో పులిపై దాడి చేస్తాం” అంటూ ఆదివాసి భారత్ పార్టీ ఇంచార్జ్ అంజిరెడ్డి ఒక వీడియో సందేశం ద్వారా హెచ్చరించారు. ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో ఫారెస్ట్ రేంజ్ అధికారులు రంగంలోకి దిగారు. పులి తన దారిన తాను వెళ్ళిపోతుందని, మరో రెండు రోజుల పాటు గిరిజనులు అడవిలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. పులి దాడిలో గాయపడిన ఆవుదూడకు పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు.

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు: బొత్స

వచ్చానని, శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. తాను బాగానే ఉన్నానని, ఆందోళన అనవసరమని తెలిపారు. రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవాల్సి ఉండటంతో హైదరాబాద్ వచ్చానని పేర్కొన్నారు. ఇదే అంశంపై బొత్స కుమార్తె కూడా స్పందించారు. ఆయనకు ప్రమాదం ఏమీలేదని, రెగ్యులర్ చెకప్ కోసం వెళ్లామని వివరించారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి’కి రూ. 600 కోట్లు

460 కోట్లు కేటాయించినట్లు రామానాయుడు వివరించారు. 2014-19లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. సుజల స్రవంతి ద్వారా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఆయన స్పష్టం చేశారు. 63.20 టిఎంసిల నీటితో 8లక్షల ఎకరాలకు సాగు నీరు, 30లక్షల మంది ప్రజలకు తాగు నీటితో పాటు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు నీరందించేలా సుజల స్రవంతికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకంను ఫేజ్-1లో 2022 కోట్లు, ఫేజ్-2 లో 4210 కోట్లతో పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం పనులను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకువెళుతోందన్నారు. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవ్వాలంటే పోలవరం ఎడమ ప్రధాన కాలువ కీలకమైనదిగా ఆయన చెప్పారు. ఇంత కీలకమైన ఎడమ కాలువ పనులకు 2014-19 లో తెదేపా ప్రభుత్వం చేసిన పనులు తప్ప, గత 5ఏళ్ళ వైసిపీ పాలనలో ఒక్కరూపాయి ఖర్చు గానీ, తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదని రామానాయుడు విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో 63 కోట్లు మాత్రమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 1209 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. 2026 జూన్ నాటికి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అనకాపల్లి వరకు నీళ్ళు తీసుకెళ్ళేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు.

## గత ప్రభుత్వంలో ఏయూని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు!

విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్ పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఆ నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది, ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 29వ ర్యాంక్ లో ఉండగా, 2023నాటికి 76వ ర్యాంక్ కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్ -10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా, 2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

## సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
ఫిబ్రవరి 28
శనివారం 2026



# సంపాదకీయం

# పౌష్టికాహార లేమిలో భారతావని!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపంనుండిగట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపు మరణిస్తున్నా రని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోష కాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహి త్యం కిందకే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో అవి ఏ మేరకు వారికి అందుతు న్నాయో అధ్యయనం చేయడమే కాదు, పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణలోపం కారణంగానే తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం(మీఖశ్రీఅబ్‌తీఉ‌అశీఅ) పెచ్చురిల్లిపో తున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభైకోట్లకుపైగా ఉంది.

2014తో పోలిస్తే ముప్పైశాతం అధికం. భారత్లో పౌష్టి కాహారంలో ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2018-20 మధ్యకాలంలో ముప్పైశాతం, భారత్లో పదహారుశాతం పాకిస్థాన్లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదురొౖంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో(మీఖశ్రీఅబ్‌తీఉ‌అశీఅ) బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్ లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. భారత్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర పాలకులు సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజన. పథకం తదితర కార్యక్రమాలెన్నో కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపా న్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అంది స్తున్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా భారత్ లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగానే ఆరోగ్య పరంగా ముఖ్యంగా మహిళలల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పై శాతానికి పైగా వయసుకు తగిన ఎత్తు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం తగిన బరువు ఉండడం లేదు. ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాన్ని ఎదు ర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అస్సాం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభై యేళ్లలోపు ఉన్న మహిళలలో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు.

ఎనభైశాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపా న్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోష కాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగు తూనే ఉన్నది. పిల్లల్లో తీవ్రంగా ఉన్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించి అమలు చేస్తున్నది. పథకాలు, ఉద్దే శాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు లోటుపాట్ల తో మునిగితేలుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపో తున్నది. వాస్తవంగా చూసినా భారత్లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా ఉచిత పథకాల ద్వారా నిరుపేదలకు చేయూతను అందిస్తూనే ఉన్నాయి. అయినా అందరికి రెండు పూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యాలు లేకపోవ డంవంటి కారణాలతో అంటువ్యాధులు కేంద్రాలుగా మారు తున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు విస్తరిస్తున్నాయి. ఇక సమగ్రశిశు అభివృద్ధి పథకం కింద మతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటినుంచో హెచ్చరిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలను, పక్క దారి పడుతున్న పథకాల గూర్చి ఎప్పటికప్పుడు వివరి స్తూనే ఉన్నది. అయినా ఆ నివేదికను పట్టించుకునే వారు లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థి తుల్లో కొత్త పథకాలగూర్చి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

---

## ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన శ్రీ బొమ్మిడి వెంకటేశ్వర్లు గారికి రేపు సన్మాన సభ

**ఐ. పోలవరం మండలం ..ఫిబ్రవరి 27( తెలుగు రాష్ట్రం విలేఖరి)**







ఐ.పోలవరం మండలంలోని కరవాకులంక గ్రామానికి చెందిన గౌరవనీయులు, అంబేద్కర్ రీయూలు అన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ బొమ్మిడి వెంకటేశ్వర్లు గారు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) పదవి నుండి సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా పదోన్నతి పొందిన సందర్భంగా అభినందన సభ నిర్వహించనున్నట్లు ఐ. పోలవరం మండల మాల మహానాడు జేఏసీ కార్యవర్గం వెల్లడించింది. ఈ సందర్భంగా ఐ. పోలవరం మండల మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో కృతజ్ఞతా పూర్వక సన్మాన సభను ఫిబ్రవరి 28, 2026 శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పాత ఇంజరం గ్రామంలోని జి.ఎం.సి. బాలయోగి గారి విగ్రహం ఎదురుగా ఉన్న అంబేద్కర్ స్థలంలో నిర్వహించనున్నారు. శ్రీ బొమ్మిడి వెంకటేశ్వర్లు గారు తమ విధుల్లో నిబద్ధత, కృషి, సేవాభావంతో పదోన్నతి సాధించారని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆయన సాధించిన ఈ విజయంపై మండలంలోని దళిత సోదరులు, అభిమానులు గర్వంగా భావిస్తున్నారని తెలిపారు. కావున దళిత సోదరులు, వెంకటేశ్వర్లు గారి అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐ. పోలవరం మండల మాల మహానాడు జేఏసీ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

## టీటీడీ 29వ వేద శాస్త్ర,ఆగమ విద్వత్ సదస్సుకు కొత్తలంక బాబ్జి

**ముమ్మిడివరం, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**



కోనసీమ ప్రాంతంలో ప్రముఖ వేద,ఆగమ శాస్త్ర పండితుల కొత్తలంక వాస్తవ్యులు శ్రీ బాదంపూడి ప్రసాద శర్మ(బాబ్జి) కు టీటీడీ నిర్వహించే 29 వ వేద శాస్త్ర,ఆగమ విద్వత్ సదస్సుకు ఆహ్వానం వచ్చింది. టీటీడీ వచ్చే నెల 8 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు తిరుమల లోని ధర్మగిరి లో గల ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఈ సదస్సులో 10 వ తేదీన జరిగే వార్షిక పండిత సభలో పాల్గొని సంబంధిత విభాగంలో పారాయణ చెయ్యాలని కోరుతూ టీటీడీ కార్యదర్శి ఆచార్య కే.ఎస్.ఎస్. అవధాని పేరు తో కూడిన ఆహ్వాన పత్రాన్ని బాబ్జి అందుకున్నారు. ఈ వార్షిక సదస్సులో పాల్గొవడానికి అయ్యే ఖర్చులు,సంభావన టీటీడీ భరిస్తుందని ఈ లేఖ లో స్పష్టం చేశారు. కోనసీమ ప్రాంతంలో వేద,ఆగమ శాస్త్ర అభివృద్ధికి కొత్తలంక బాబ్జి గా పేరు పడిన ఈ బాదంపూడి ప్రసాద శర్మ విశేషంగా కృషి చేస్తున్నారు. ఎప్పుడు ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పలు ప్రాంతాలకు ఆయన సుపరిచితుడే. ఆలయ ప్రతిష్ఠలు, మహా రుద్ర యాగాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ లో ఆయనకు ఆయనే సాటి. అంతెందుకు ఏ చిన్న గ్రామం వారైనా ఒక గుడి కట్టాలన్న,ఒక యాగం,యజ్ఞం చెయ్యాలన్న ఆది ఎంత పెద్దది అయినా సరే మీకెందుకు మీ వెనుక నేను ఉన్నాను ముందుకు వెళ్ళండి అని వెన్ను దన్ను గా నిలచి కోనసీమ లో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన ఘనత ఆయనకు ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే కొత్తలంక బాబ్జి గారు ముహూర్తం పెట్టారు అంటే అది ఎటువంటి కార్యక్రమం అయినా దిగ్విజయంగా పూర్తి కావాల్సిందే అన్న మంచి పేరు ఉంది. ఇటువంటి మంచి పేరు ఉన్న బాబ్జి కి టీటీడీ నుండి ఈ సదస్సుకు ఆహ్వానం రావడం పట్ల కోనసీమ అంతటా ఉన్న హిందూ ఆధ్యాతిక వాదులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## బోడకొండమ్మ ఘాట్ రోడ్డులో తారు ట్యాంకర్ అడ్డం... కిలోమీటర్ల మేర వాహనాల నిలువు!



**చింతపల్లి, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** చింతపల్లి మండలంలోని బోడ కొండమ్మ ఘాట్ రోడ్డులో ప్రమాదకర హెయిర్‌పిన్ మలుపు వద్ద తారు ట్యాంకర్ లారీ సాంకేతిక లోపంతో మధ్య రోడ్డుపై నిలిచిపోవడంతో నర్సీపట్నం--చింతపల్లి ప్రధాన మార్గంలో రాకపోకలు రెండు గంటలపాటు పూర్తిగా స్థంభించాయి. శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఈ ఘటనతో ఘాట్ రోడ్డులో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నర్సీపట్నం నుంచి చింతపల్లి వైపు రహదారి పనుల కోసం వేడి తారు తరలిస్తున్న ట్యాంకర్ బోడ కొండమ్మ ఆలయ వ్యూ పాయింట్ సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద అకస్మాత్తుగా యాంత్రిక లోపానికి గురైంది. రహదారి సన్నగా ఉండటం, మలుపు తీవ్రంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు రెండు వైపులా నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. కొండ ప్రాంతం కావడంతో వాహనాలను వెనక్కి తిప్పే అవకాశం లేక ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. సమాచారం అందుకున్న చింతపల్లి ఎస్సై జి. వీరబాబు ఆదేశాల మేరకు ఏఎస్ఐ నాగేశ్వరరావు పోలీసు సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ట్యాంకర్‌లో ఏర్పడిన లోపాన్ని అక్కడికక్కడే మరమ్మతు చేసి వాహనాన్ని రహదారి పక్కకు తరలించడంతో సాయంత్రానికి రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ప్రమాదకర ఘాట్ మలుపులో వేడి తారు లోడుతో ఉన్న భారీ వాహనం నిలిచిపోవడం పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. లంబసింగి--చింతపల్లి ఘాట్ రోడ్డులో తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రహదారిని విస్తరించి భద్రతా చర్యలు చేపట్టాలని మన్యం ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యను వేగంగా పరిష్కరించిన పోలీసు సిబ్బందిని వాహనదారులు అభినందించారు.

## పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి

**-20 మంది అరెస్ట్ 32 వేలు నగదు, ఎనిమిది మోటార్ సైకిల్, 19 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

**అమలాపురం, ఫిబ్రవరి 27, తెలుగు రాష్ట్రం న్యూస్:-**



మామిడికుదురు మండలం పాసర్లపూడి బాడవలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై నగరం పోలీసులు గురువారం మెరుపు దాడి చేశారు. ఎస్ఐ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ?32 వేల నగదు, 8 మోటార్ సైకిళ్లు, 19 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

## రాణీ రామకృష్ణ కుటుంబ సభ్యులకు పరామర్శ

**పి.గన్నవరం, ఫిబ్రవరి 27, తెలుగు రాష్ట్రం న్యూస్:-**






పి గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఊ డిముడి గ్రామం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాణీ రామకృష్ణ గారు అకాల మరణం కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పార్థిక దేహానికి పార్టీ జెండాని కప్పి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి పెద్ద టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్క సునీల్ మండల ఉపాధ్యక్షులు తోట రామకృష్ణ ఆర్కే రిమరియు పత్తిపాటి వెంకన్న బాబు గారు ఉడుముడి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా ప్రభాకర్ సెక్రెటరీ మోహన్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు


# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండారు

## పుష్కరాలు, నియోజకవర్గ అభివృద్ధికి నిధుల విజ్ఞప్తి

**కొత్తపేట ఫిబ్రవరి 27 ( తెలుగు రాష్ట్రం )**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం సీఎం పేషీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తపేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయన చర్చించినట్లు తెలిపారు. పుష్కరాల సందర్భంగా దేవాదాయశాఖ ద్వారా దేవాలయాల అభివృద్ధి, పుష్కర ఘాట్ల సదుపాయాల మెరుగుదలకు నిధులు కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. ఆర్అండ్‌బి శాఖ ద్వారా ప్రధాన రహదారుల విస్తరణ, మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని వివరించినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జలవనరులశాఖ ద్వారా పుష్కర ఘాట్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించినట్లు పేర్కొన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన నిధుల కేటాయింపుపై కూడా దృష్టి సారించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తమ వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు.






# కిరాణా షాపులే లక్ష్యంగా బంగారు గొలుసుల దొంగతనాలు


## ఇద్దరు ముద్దాయిల అరెస్ట్

**అమలాపురం, ఫిబ్రవరి 27, తెలుగు రాష్ట్రం న్యూస్**

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆదేశాలతో చాకచక్యంగా పట్టుకున్న ద్రాక్షారామ పోలీసులులి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆదేశాల మేరకు, రామచంద్రపురం సబ్-డివిజన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలను ద్రాక్షారామ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు 48 గ్రాముల బంగారం మరియు నేరానికి ఉపయోగించిన సుజుకి యాక్సెస్ స్కూటర్ను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:**

మురమళ్ళ గ్రామానికి చెందిన రాయపురెడ్డి రమేష్ (25), మీసాల త్రిమూర్తులు అలియాస్ నాని (38) అనే ఇద్దరు వ్యక్తులు అప్పుల బాధ తాళలేక దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరు ప్రధానంగా రోడ్డు పక్కన ఉండే కిరాణా షాపులను లక్ష్యంగా చేసుకునేవారు. షాపుల్లో ఒంటరిగా ఉన్న మహిళలను గమనించి, ఏదో ఒక వస్తువు కొంటున్నట్లుగా నటించి, అదను చూసి వారి మెడలోని బంగారు గొలుసులను తెంచుకుని స్కూటర్ పై పరారయ్యేవారు.



**నిర్వహించిన నేరాలు:**

1. పెద్దాపురం (ఆగస్టు 31, 2025): ఎల్.ఐ.సి ఆఫీస్ పక్కన కిరాణా షాపులో మహిళ మెడలోని బంగారు త్రాడు దొంగతనం.
2. పిఠాపురం (నవంబర్ 25, 2025): సామర్లకోట రోడ్డులోని షాపు వద్ద సిగరెట్లు కొంటున్నట్లు నటించి మహిళ మెడలో గొలుసు అపహరణ.
3. ద్రాక్షారామ (ఫిబ్రవరి 24, 2026): అన్నాయిపేటలోని షణ్ముఖ సూపర్ బజార్ వద్ద చాక్లెట్లు కొంటున్నట్లు నటించి మహిళ మెడలోని గొలుసు లాక్కెళ్లారు.

**అరెస్ట్ చేసిన విధానం:**

నేరాల అదుపునకు ఎస్పీ ఆదేశాల మేరకు ఇంచార్జి పోలీస్ ఆఫీసర్ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సిసి టీవీ ఫుటేజ్ మరియు సాంకేతిక ఆధారాలతో నిఘా ఉంచిన పోలీసులు, శుక్రవారం సాయంత్రం 06:00 గంటలకు అన్నాయిపేట పాలకేంద్రం వద్ద ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

48 గ్రాముల బంగారు ఆభరణాలు (రెండు త్రాడులు, ఒక ముక్క).
ఎపి 39 ఎస్ ఎన్ 1985 నెంబరు గల సుజుకి యాక్సెస్ 125 స్కూటర్.

**పోలీసు బృందానికి అభినందనలు:**

కేసును త్వరితగతిన ఛేదించిన రామచంద్రపురం సి.ఐ ఎం. వెంకట నారాయణ, ద్రాక్షారామ ఎస్.ఐ ఎం. లక్ష్మణ్, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, వెంకట రమణ, సుందర్ కుమార్, హోమ్ గార్డ్ రాంబాబు మరియు క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ముగిసిన లెజిస్లేటివ్ క్రీడలు

**అమరావతి, పిబ్రవరి 27 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**

ఏపీ శాసనసభ, శాసనమండలి సభ్యులు కు రెండో విడత ఆట విడుపు పేరుతో నిర్వహించిన ఆటలు విజయవంత మయ్యాయని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.మీడియా కు కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరవేసినందుకు కృతజ్ఞతలు చెబుతున్నామని .క్రీడా రంగాన్ని ప్రోత్సహించేలా ప్రజాప్రతినిధులు ఆటలపోటీలకు కవరేజి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు మమ్మలను పిలిచి తనలో ఆలోచన చెప్పారని 2025 కన్నా ఈ యేడాది చాలా ఘనంగా ఆటల పోటీలు జరిగాయని మంత్రులు, ఎమ్మెల్యే లు ప్రొఫెషనల్ క్రీడాకారుల్లా ఆడారని .కబడ్డీ లో పలువరు గాయపడినా లెక్క చేయకుండా పాల్గొన్నారని .పరుగు పందెంలో బుచ్చయ్య చౌదరి వంటి వాళ్లు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం క్రీడలు అన్నాక గెలుపు, ఓటమిలు, దెబ్బలు సహజం ఈ క్రీడా పోటీలు తల్లిదండ్రులు కు, నేటి యువతకు ఒక స్ఫూర్తి గా నిలిచాయని .ముగ్గురు వైసిపి ఎమ్మెల్సీలు కుడా ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు.వైసిపి ఎమ్మెల్యే లు కూడా వచ్చి ఆడి ఉంటే బాగుండేదన్నారు..జగన్మోహన్ రెడ్డి ఆయన టీం కూడా వచ్చి ఆడి ఉంటే ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేది.క్రీడలను ప్రోత్సహిస్తామని ప్రకటనలు చేయకుండా కూటమి సభ్యులు పాల్గొని అందరకీ ఆదర్శంగా నిలిచారని .ఇదే ఉత్తేజం తో వారి వారి నియోజక వర్గాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులు ను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.ఈ యేడాది కూడా ప్రజాప్రతినిధులు అందరూ అద్భుతంగా ఆడారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ అయితే దాయాదుల పోరు ను మించి ఆసక్తి కలిగించింది.నాదెండ్ల మనోహర్ టీం, అచ్చెంనాయుడు టీంలు అద్భుతమైన ప్రదర్శన తో ఆకట్టుకున్నాయి.వరుసగా రెండేళ్లు నాదెండ్ల మనోహర్ టీం విజయం సాధించింది.సుభాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, సుందరపు విజయ్ కుమార్ లు ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచారు.మొత్తం 13 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తాం.డెబ్బై యేళ్ల వయసులో కామినేని శ్రీనివాసరావు కబడ్డి విజేత గా నిలిచారు.ఓవరాల్ గా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ లో రఘురామకృష్ణరాజు టీం గెలుపొందింది.క్యారమ్ లో మంత్రి సుభాష్ విజేత గా నిలిచారు.గద్దె రామ్మోహన్ వివిధ క్రీడాంశాల్లో మొదటి స్థానం సంపాదించారు.శాప్ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా పోటీలును అద్భుతంగా నిర్వహించారు.

# జనసేన సభ్యుత్వ నమోదుతో రూ. 5 లక్షల ప్రమాద బీమా.

### -కొత్తపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సూచనలతో ముందడుగు..



**ఆలమూరు ఫిబ్రవరి27 (తెలుగు రాష్ట్రం రిపోర్టర్)**

జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభమైందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య తెలిపారు. ఆలమురు మండలం చొప్పెల్ల గ్రామంలో పార్టీ నియమించిన సాధక్ లు నాయకులతో శుక్రవారం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్యహించారు.అనంతరం అయన మాట్లాడుతూ కొత్తతరం యువకులను నాయకులుగా తయారు చేయటానికి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సభ్యత్వ రుసుమును రూ.400 కు తగ్గించారని, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పార్టీలో సభ్యులుగా చేర్చుకోవడంతో పాటు వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ మహత్తర బీమా సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ ముందు చూపుకు నిదర్శనమన్నారు.మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన సాధక్ లు,నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతారన్నారు. ఆసక్తిగల వారంతా వాలంటీర్లను సంప్రదించి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని,ఈ అవకాశాన్ని మండలంలోని జనసేన అభిమానులు, జనసైనికులు,యువకులు,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూరపురెడ్డి సత్య కోరారు.

# ఆలమూరులో స్వచ్ఛాంధ్రకు మరో ముందడుగు

### -త్వరలో స్వచ్ఛరధం ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా శుభ ప్రారంభం ఎంపీడీఓ ఎ రాజు







**ఆలమూరు ఫిబ్రవరి27 (తెలుగు రాష్ట్రం రిపోర్టర్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలానికి ప్రత్యేకంగా సిద్ధం చేసిన స్వచ్ఛరధం త్వరలో ప్రారంభం కానుందని ఎంపీడీవో ఎ రాజు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ స్వచ్ఛరధాన్ని స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద నుంచి పొడి చెత్తను సేకరించేందుకు ప్రత్యేకంగా ఈ స్వచ్ఛరధాన్ని వినియోగించనున్నట్లు చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్త వర్గీకరణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా, ఇంటి వద్ద సేకరించిన పొడి చెత్తకు బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే వినూత్న విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రజల్లో చెత్త వర్గీకరణపై చైతన్యం పెరగడమే కాకుండా, గ్రామాలు పరిశుభ్రతలో ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.స్వచ్ఛరధం ప్రారంభంతో మండలంలో పరిశుభ్రత కార్యక్రమాలకు మరింత ఊపందుతుందని, ప్రతి కుటుంబం స్వచ్ఛత బాధ్యతను తీసుకోవాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పంచాయతీలకు నిధుల వరద



**కాకినాడ, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

పంచాయతీరాజ్ శాఖ ను ప్రభావంతమైన శాఖగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పెద్ద ఎత్తున నిధులు లభించనున్నాయని మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంచాయతీల ప్రగతికి అవరోధాలుగా ఉన్న లోపభూయిష్ట విధానాలను సరి చేస్తూ వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుతున్నారని అన్నారు. దీనికి నిదర్శనం పట్టణ అభివృద్ధి అథార్టీల ద్వారా వసూలు చేస్తున్న ఫీజుల ఆదాయంలో గ్రామ పంచాయతీలకు నిధులు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం( జీవో నెంబర్ 40 తేదీ 26 ఫిబ్రవరి 2026) అని అన్నారు. అనుమతులు తీసుకోని లేఅవుట్లు, భవనాల క్రమబద్ధీకరణకు సంబంధించిన పథకాలు( ఎల్ఆర్ఎస్ మరియు బిపిఎస్) క్రింద పట్టణ అభివృద్ధి అథారిటీ వసూలు చేసే ఫీజులలో సంబంధిత గ్రామ పంచాయతీలకు వాటా నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. మంత్రి పవన్ కళ్యాణ్ కృషి వలన తొలిసారిగా ఎల్ఆర్ఎస్ పథకం కింద పట్టణ అభివృద్ధి అథారిటీ వసూలు చేసే ఆదాయంలో గ్రామ పంచాయతీలకు 50 శాతం నిధులు లభించనున్నాయని అన్నారు. బిపిఎస్ క్రింద పట్టణ అభివృద్ధి అథారిటీ వసూలు చేసే నిధులలో గ్రామ పంచాయతీలకు 70 శాతం వాటా లభించనుందని అన్నారు. ఇప్పటికే 2026- 27 రాష్ట్ర బడ్జెట్లో రూ. 22 వేల 941 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంచడానికి ప్రతి అవకాశాన్ని పవన్ కళ్యాణ్ ఉపయోగించుకుంటూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని, ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నారని అడబాల కొనియాడారు.

# ముగిసిన లెజిస్లేటివ్ క్రీడలు



**అమరావతి, పిబ్రవరి 27 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**

ఏపీ శాసనసభ, శాసనమండలి సభ్యులు కు రెండో విడత ఆట విడుపు పేరుతో నిర్వహించిన ఆటలు విజయవంత మయ్యాయని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.మీడియా కు కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరవేసినందుకు కృతజ్ఞతలు చెబుతున్నామని .క్రీడా రంగాన్ని ప్రోత్సహించేలా ప్రజాప్రతినిధులు ఆటలపోటీలకు కవరేజి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు మమ్మలను పిలిచి తనలో ఆలోచన చెప్పారని 2025 కన్నా ఈ యేడాది చాలా ఘనంగా ఆటల పోటీలు జరిగాయని మంత్రులు, ఎమ్మెల్యే లు ప్రొఫెషనల్ క్రీడాకారుల్లా ఆడారని .కబడ్డీ లో పలువరు గాయపడినా లెక్క చేయకుండా పాల్గొన్నారని .పరుగు పందెంలో బుచ్చయ్య చౌదరి వంటి వాళ్లు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం క్రీడలు అన్నాక గెలుపు, ఓటమిలు, దెబ్బలు సహజం ఈ క్రీడా పోటీలు తల్లిదండ్రులు కు, నేటి యువతకు ఒక స్ఫూర్తి గా నిలిచాయని .ముగ్గురు వైసిపి ఎమ్మెల్సీలు కుడా ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు.వైసిపి ఎమ్మెల్యే లు కూడా వచ్చి ఆడి ఉంటే బాగుండేదన్నారు..జగన్మోహన్ రెడ్డి ఆయన టీం కూడా వచ్చి ఆడి ఉంటే ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేది.క్రీడలను ప్రోత్సహిస్తామని ప్రకటనలు చేయకుండా కూటమి సభ్యులు పాల్గొని అందరకీ ఆదర్శంగా నిలిచారని .ఇదే ఉత్తేజం తో వారి వారి నియోజక వర్గాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులు ను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.ఈ యేడాది కూడా ప్రజాప్రతినిధులు అందరూ అద్భుతంగా ఆడారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ అయితే దాయాదుల పోరు ను మించి ఆసక్తి కలిగించింది.నాదెండ్ల మనోహర్ టీం, అచ్చెంనాయుడు టీంలు అద్భుతమైన ప్రదర్శన తో ఆకట్టుకున్నాయి.వరుసగా రెండేళ్లు నాదెండ్ల మనోహర్ టీం విజయం సాధించింది.సుభాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, సుందరపు విజయ్ కుమార్ లు ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచారు.మొత్తం 13 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తాం.డెబ్బై యేళ్ల వయసులో కామినేని శ్రీనివాసరావు కబడ్డి విజేత గా నిలిచారు.ఓవరాల్ గా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ లో రఘురామకృష్ణరాజు టీం గెలుపొందింది.క్యారమ్ లో మంత్రి సుభాష్ విజేత గా నిలిచారు.గద్దె రామ్మోహన్ వివిధ క్రీడాంశాల్లో మొదటి స్థానం సంపాదించారు.శాప్ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా పోటీలును అద్భుతంగా నిర్వహించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన తోట లక్ష్మీనారాయణ



**టీ నర్సాపురం,ఫిబ్రవరి 27 తెలుగు రాష్ట్రం విలేఖరి )**

మండల పరిధిలోని తిరుమలదేవిపేట గ్రామం లో అనారోగ్య సమస్య బాధ పడుతున్న బుగ్గల నాగ దుర్గ కి ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ , పోలవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోరాగం శ్రీనివాసులు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 66,200/ చెక్కు అందజేసినట్లు అని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యశోదా ఆసుపత్రి వారిచే నోటి కేన్సర్ పై అవగాహన



**కాకినాడ, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం రూరల్ )**

కాకినాడ విద్యుత్ నగర్ లో ఉన్న ఎ కన్వెన్షన్ హాలు లో కాకినాడ దంత వైద్యుల కు హైదరాబాద్ యశోద ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిష్ట్ డా హేమంత్ ఉదయరాజు చే నోటి కేన్సర్ ల పైనఅవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నోటిలో ఉండే కణాలు అదుపు తప్పి పెరగడాన్ని నోటి క్యాన్సర్ అంటారని, ఇది పెదవులు, నాలుక, బుగ్గల లోపలి భాగం, చిగుళ్లు లేదా నోటి పైకప్పు మీద రావచ్చని, నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం చాలా ముఖ్యమనీ,రెండు వారాల కంటే ఎక్కువ కాలం గడిచినా తగ్గని నోటి పుండ్లునోటి లోపల తెల్లటి మచ్చలు లేదా ఎర్రటిమచ్చలుకనిపించడం,నోటిలో లేదా మెడ భాగంలో గడ్డలు తగలడం లేదా వాపు రావడం , నమలడం, మింగడం లేదా నాలుక కదపడంకష్టంగాఅనిపించడం,పళ్లు వదులుగా అవ్వడం లేదా చిగుళ్ల నుండి రక్తస్రావం కావడంపెదవి లేదా గడ్డం భాగం మొద్దుబారినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకూడదని అన్నారు నోటి క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలు ,సిగరెట్లు, బీడీలు తాగడం లేదా ఖైనీ, గుట్కా నమలడం,మితిమీరిన మద్యం సేవించడం, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇన్ఫెక్షన్ అని తెలిపారు, క్యాన్సర్ సోకిన కణితిని మరియు దాని చుట్టుపక్కల ప్రభావితమైన కణజాలాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించడం రేడియేషన్ థెరపీ అధిక శక్తి గల ఎక్స్-రే కిరణాలను ఉపయోగించి క్యాన్సర్ కణాలను నాశనం చేయడం,కీమోథెరపీ ,శక్తివంతమైన మందుల ద్వారా క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టడం వంటి వైద్య విధానాలతో చికిత్స చేయవచ్చు అని అన్నారు. ఈ కేన్సర్ నివారణ చర్యల లో భాగంగా పొగాకు మరియు మద్యం అలవాట్లకు దూరంగా ఉండటం రోజూ రెండుసార్లు పళ్లు తోముకుంటూ నోటి పరిశుభ్రతను పాటించడం, పోషకాహారం (పండ్లు, కూరగాయలు) తీసుకోవడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ పర్యవేక్షకులు శివ కుమార్, కాకినాడ దంత వైద్యులు, డా వి వి రావు, డా అడ్డాల సత్యనారాయణ, డా రఘురామ్, డా సిరాజ్, డా చైతన్య, డా దీపా ,డా పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి వేదికగా రాష్ట్ర కాపు మహాసభ

### - మార్చ్ 8న కాపు నేతలతో ఆత్మీయ సమావేశం-

### వడ్డి మల్లికార్జున్ ప్రసాద్






**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 27: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**

గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రాన్ని దోచుకుని తింటే ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని, రాజధాని పేరుతో అమరావతిని అన్ని విధాలుగా దోచుకుని తింటుతున్నారని ప్రముఖ కాపు నేత వడ్డి మల్లికార్జున్ ప్రసాద్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో కాపులకు అందుతున్న సంక్షేమం అంతంత మాత్రమేనని విమర్శించారు. స్థానిక ఎవి అప్పారావు రోడ్‌లో ఉన్న ఆయన నివాసంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వడ్డి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన రాజమహేంద్రవరంలో జరిగే కాపు ఆత్మీయ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎవి అప్పారావు రోడ్‌లో ఉన్న అర్బన్ కేఫ్‌లో ఆదివారం జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కాపు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా హాజరుకానున్నట్టు తెలిపారు. కాపులకు అమరావతి రాజధానిలో 500 ఎకరాల స్థలం కేటాయించాలన్న ప్రధాన అజెండాతో ఈ సమావేశం జరుగుతుందన్నారు. దీనితో పాటు కాపు జేఏసీ ఏర్పాటు, కాపుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా తీర్మానాలు చేస్తామని వివరించారు. రాజధానిలో చాలా మందికి ప్రభుత్వం ఇష్టమొచ్చినట్టుగా వేలాది ఎకరాలు కేటాయిస్తుందని, తమ కాపు సామాజిక వర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని 500 ఎకరాలు కేటాయించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బలీయమైన శక్తిగా ఉన్న కాపులను ఓటింగ్ యంత్రాలుగా వాడుకుంటున్నారే తప్ప వారి సంక్షేమానికి అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. కాపులకు పదవులు ఇచ్చినా వారు అధికారాన్ని చెలాయించకుండా నియంత్రిస్తుండటం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. మారొక నాయకుడు దేశిరెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో కాపుల వాటాను తేల్చాలని డిమాండ్ చేసారు. కాపులకు రిజర్వేషన్లు ఇచ్చి బీసీల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలు కాపులను కరివేపాకులా వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముద్దాల అను మాట్లాడుతూ కాపు జాతి ముద్దుబిడ్డ వడ్డి మల్లికార్జున్ ప్రసాద్ ఆధ్వర్యలో జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాపు ప్రముఖులు తరలిరావాలని కోరారు. కాపుల్లో రాబోయే తరానికైనా రిజర్వేషన్లు అమలు చేస్తే కాపుల అభ్యున్నతికి వీలవుతుందన్న విషయాన్ని పాలకులు గ్రహించాలన్నారు.

# నేడు సామాజిక పించన్లు పంపిణీ

**మొగల్తూరు ఫిబ్రవరి 27(తెలుగు రాష్ట్రం విలేకరి):**



ఎన్టీఆర్ భరోసా పించన్లను మార్చి నెలకు సంబందించి ఒక రోజు ముందుగానే పంపిణీకి ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి తెలిపారు. మార్చి 1వ తేది ఆదివారం కావడంతో శనివారం పించన్లను లబ్దిదారులకుఒక రోజు ముందుగానే అందించేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మొగల్తూరు మండలంలోని 17 గ్రామాలకు సంబందించి 10,393 మంది లబ్దిదారులకు గానూ రూ.4కోట్ల 4లక్షల 5వేలు అందించడం జరుగుతుం దన్నారు. శనివారం లబ్దిదారులు అందుబాటులో లేకుంటే మార్చి 2వ తేదిన అందిస్తామని ఎంపీడీవో వివరించారు

# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కలిసిన నియోజకవర్గ 12 మండలాల జనసేన నాయకులు

## -ముంపు మండలాల సమస్యలు పై వినతి

ఎటపాక, ఫిబ్రవరి 27 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )



రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను గురువారం రాజమండ్రి లోని ఆయన నివాసంలో రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన 12 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల వేదనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం ప్రాంతాలు పోలవరం ప్రాజెక్టు వెనక జలాల ప్రభావంతో ప్రతి ఏడాది ముంపునకు గురవుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. 41.5 కాంటూరు లెవల్ ప్రాతిపదికన కాకుండా ఎటపాక మండలాన్ని మొత్తంగా ఒకే యూనిట్‌గా పరిగణించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పునరావాస ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అర్హులైన నిర్వాసితులందరికీ భూ ప్యాకేజీ మంజూరు చేసి పెండింగ్ భూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.గ్రామాల్లో పాడైన అంతర్గత రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. గుండాల ఇసుక ర్యాంప్‌లో ఇసుక కొనుగోలు చేసి తెలంగాణకు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ముంపు మండలాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని, ఈ అంశాలను జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కూడా విస్తృతంగా చర్చించారు. నేతల వినతిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల తీవ్రతను గుర్తిస్తున్నానని, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారాసు గంగాధర్‌తో పాటు 12 మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అక్రమ చెరువుల త్రవ్వకాలు

## - ప్రభుత్వ ఆదాయానికి భారీగండి - అమలు కానీ సదా యాక్ట్



బంటుమిల్లి, తెలుగు రాష్ట్రం విలేఖరి, ఫిబ్రవరి 27

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న వాటి ఆదాయానికి మాత్రం కిందిస్థాయి నాయకులు అధికారులు గండి కొడుతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న అక్రమ చేపల చెరువుల త్రవ్వకాలే ఇందుకు ఉదాహరణ. బంటుమిల్లి మండలంలోని పెద్ద తుమ్మిడి, మలపరాజు గూడెం, నీలిపూడి, చిన చందాల గ్రామాలతోపాటు పలు గ్రామాలల్లో రొయ్యలు చేపల చెరువుల తవ్వకాలు అడ్డగోలుగా సాగుతున్నాయి. అయితే ఈ తతంగమంతా చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. అంతేకాకుండా కొన్ని రోజుల కిందట బంటుమిల్లి మండలంలోని పగలు రాత్రి తేడా లేకుండా మోడీ, జైపురం నుంచి 214 జాతీయా రహదారికి పంటభూముల్లో ( ల్యాండ్ కన్వర్షన్) లేకుండా ఏలాంటి అనుమతి లేకుండా పనుల జరుగుతున్నాయని గ్రామ, మండల స్థాయి అధికారులకు సమాచారం అందించినప్పటికీ నేటికీ విచారణ కూడా చేపట్టలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం పెద్ద తుమ్మిడి, మలపరాజు గూడెం, మణిమేశ్వరం, గ్రామాలనుంచి చేపల చెరువుల తవ్వకాలపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రెవెన్యూ శాఖపై ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే చేపల చెరువుల తవ్వేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదంతా చూస్తున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వనికి అందాల్సిన ఆధాయాన్ని అక్రమార్కులు గండి కొడుతున్నారు. -- జాడరాని సదా యాక్ట్ గత వైసిపి ప్రభుత్వం 2022 ఆగస్టు 31వ తేదీన సదా యాక్ట్ ను అమల్లోకి తీసుకువచ్చింది. దీనివలన మత్స్య శాఖకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో చేపల రొయ్యల చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇస్తూ అలాగే జీవితకాలం ఈ సడలింపు ఉంటుందంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులోని భాగంగానే ఎకరానికి వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. కానీ పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో వందల ఎకరాల్లో చేపల రొయ్యల చెరువుల మరమ్మత్తులు జరుగుతున్నాయి. కానీ వీటిలో సగానికి పైగా సదా యాక్ట్ అనుమతులు లేకుండా మరమ్మత్తులు చేస్తున్నారు. ఇదంతా చూస్తున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న సమాచారం ఉన్నప్పటికీ వాటి వైపు కన్నెత్తి చూడటం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.– ఈ విషయంపై బంటుమిల్లి మత్స్య సహాయసంచాలకులు( ఫిషరీస్ ఏడి) సీతారామరాజును వివరణ కోరగా అనుమతులు లేకుండా జరుగుతున్న రొయ్యల, చేపల చెరువుల పనులను వెంటనే నిలిపివేస్తామని వివరణ ఇచ్చారు

# సుందరీకరణలో రాజమహేంద్రవరం

## - అభివృద్ధి పనులు పరిశీలనలో - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 27: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

స్థానిక కంబాల చెరువు వద్ద మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం వద్ద ట్రాఫిక్‌నకు ఎలాంటి అంతరాయం లేకుండా సదరు జంక్షన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సదరు జంక్షన్ వద్ద రూ. 3.50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జంక్షన్‌ను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో చేయాల్సిన ఈ పనులను వ్యక్తిగత కారణాలో లేక ఇతర కారణాల చేతనో గత పాలకులు పనులు పూర్తి చేయకుండా అర్ధాంతరంగా నిలిపివేశారని విమర్శించారు. నగరంలోని సురుచి సెంటర్, సిమెంటరీ పేట వంటి ఇతర బాటిల్‌నెక్ జంక్షన్‌లను కూడా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామన్నారు. గతంలో అర్ధాంతరంగా మిగిలిన ప్రాజెక్ట్.. ఇప్పుడు పూర్తి : ఈ జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం ఉన్న జంక్షన్ ఒక వైపుగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం ఉన్న ఈ జంక్షన్ వద్ద వైఎసఆర్‌సిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేసిన జక్కంపూడి రామ్మోహన్ రావు నగరానికి... నగర ప్రజలకు సుపరిచితులన్నారు. అందుకే ఆయన గౌరవార్థం విగ్రహాన్ని స్థాపించినప్పుడు ఎవరూ వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఏసీవై రెడ్డి విగ్రహావిష్కరణలో కూడా అందరూ పాల్గొన్నారని అన్నారు. ఇది నగరంలో మంచి సాంప్రదాయంగా మారిందన్నారు. ట్రాఫిక్, పరిశుభ్రత సమస్యలకు దూరం.. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి : కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కావాల్సిన... అవకాశం ఉన్న అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. నగరంలో ఇంకా తాడితోట, సురుచి జంక్షన్‌లను అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రస్తుతం టెండర్ స్టేజ్‌లో ఉన్నాయని, నగరంలోని అన్ని బాటిల్‌నెక్ పాయింట్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. నగర ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు త్వరలో పూర్తవుతాయని, ఇలాంటి జంక్షన్‌లు మరిన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నగరంలోని ట్రాఫిక్ అంతరాయానికి ఒక పరిష్కారం వస్తుందని, పారిశుద్ధ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఆయన వెంట ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కీలకం

## -కాకినాడ రూరల్ కో--కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్





కాకినాడ రూరల్,ఫిబ్రవరి 27( తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తోందని నియోజకవర్గ కో-- కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మూడో డివిజన్ లో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఆదేశాల మేరకు ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రతి వారం ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సీఎంఆర్‌ఎఫ్, చంద్రన్న బీమా తదితర సమస్యలపై మొత్తం 292 అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. అందిన ప్రతి అర్జీపై తక్షణమే స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, మూడో వార్డు ఇంచార్జ్ యాళ్ళ రాజా,తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాందేవు సీతయ్య దొర, కంచిమర్తి లావణ్య, వదరపు ఉమా, మూడో వార్డ్ ఇంచార్జ్ యాళ్ళ రాజా, దవులూరి కృష్ణకాంత్, గుడాల లోవరాజు, జనసేన నాయకులు చోడిశెట్టి సతీష్, జనసేన నాయకులు నల్లం శ్రీరాములు, మందరపు చిట్టిబాబు, కవతరపు సత్యనారాయణ, భద్రం, కొండేలా బంగారు రాజు, చుక్కా రాజు, సొరడ ధర్మ, సొరడ గణేష్, బొడ్డు దుర్గ, బొడ్డు తాతారావు, ఐల ప్రసాద్, బిల్లకుర్తి వెంకటరెడ్డి, కోట లావరాజు, అనుసూరి రాజు, తంగిళ్ళ గోవిందు, తుమ్మ సూర్యనారాయణ, తలారి సుబ్రహ్మణ్యం, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

## -ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ



అయినవిల్లి, పిబ్రవరి 27 ( తెలుగు రాష్ట్రం విలేఖరి)

మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో రావి ఫౌండేషన్ వద్ద ఆకాశం ఆసుపత్రి, అమలాపురం వారి సహకారముతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. వైద్యులు మురళీ ఆనంద్ ఎముకలు, కీళ్ళు, నడుమునొప్పి, మెడనొప్పి మొదలైన సమస్యలకు, స్త్రీల సమస్యలకు కాంతి ప్రియ మరియు విష జ్వరాలు, జలుబు, దగ్గు , బి.పి. షుగర్ మొదలైన సాధారణ సమస్యలకు ఎ శ్రీహరి సత్యనారాయణ వైద్య సేవలు అందించారు.ఈ ఉచిత వైద్య శిభిరము నందు 230 మందిని వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి రక్త పరీక్షలు, ఇ.సి.జి వంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు రావి ఫౌండేషన్ సెక్రటరీ పాలగుమ్మి వెంకట కృష్ణ తెలియజేశారు.ఈ శిబిరంలో టి ఎల్ ఎన్ కుమార్, చిక్కం పెదబాబు, గుత్తాల సతీష్ ఆధ్వర్యంలో 20 మంది ఆకాశం ఆసుపత్రి సిబ్బంది, రావి ఫౌండేషన్ మెడికల్ ఇంచార్జ్ జంగా నాగేశ్వరరావు, సభ్యులు అంగర శివసాయి గౌడ్, మంద వీరభద్రం ఎంపీటీసీ కళ్ళేపల్లి సుబ్బరాజు, మాజీ సర్పంచ్ కామన కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఆర్.టి.ఐ జిల్లా కమిటీ సభ్యుడిగా కోడి కిషోర్

### - ఉందుర్తి సుబ్బారావు చేతులమీదుగా ఘన సన్మానం



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 27: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

ఆర్టిఐ జిల్లా కోఆర్డినేట్ కమిటీ ( డి ఎల్ సి సి) సభ్యునిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా రంగంపేట మండలంలో పర్యటించిన కోడి తాతారావుఅలియాస్ కిషోర్ ను మదర్ తెరిసా సేవాసమితి ప్రతినిధులు రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ. సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా,.దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా.ప్రతినిధిగా సుదీర్ఘ కాలంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా సేవలందిస్తు, "ఆలూఎఉ" వ్యవస్థాపకులు అయ్యంకి సురేష్ బాబు సూచనల మేరకు సమాచార హక్కు చట్టంపై అనేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన బ్రోచర్లు బుక్ లైట్స్ పంపిణీ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న కోడి తాతారావు అలియాస్ కిషోర్ ను గుర్తించి ఆర్.టి.ఐ జిల్లా కోఆర్డినేట్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేయడం శుభ పరిణాయమని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి మదర్ తెరిసా సేవా సమితి తరపున వ్యవస్థాపకులు ఉందుర్తి సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కిషోర్ సేవలను కొనియాడుతూ . భవిష్యత్తులో పేద బలహీన వర్గాల వారికి మరియు స్వచ్ఛందంగా అనేక సేవలందిస్తూ మరిన్ని ఉన్నతి పదవులు పొందాలని కిషోర్ కు సూచించారుఈ కార్యక్రమంలో సమి తి అధ్యక్షురాలు కొల్లి సంధ్యా నీలిమ, పల్లేటి రాజేశ్వరరావు, బత్తిన తాతా రావు, కోరుమిల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

## మెగా ఉచిత మెడికల్ క్యాంపుకు అనూహ్య స్పందన



**గూడూరు, తెలుగు రాష్ట్రం విలేఖరి ఫిబ్రవరి 27**

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని పిండివారిపాలెం, పోసినవారిపాలెం, కొత్తపాలెం, గంజాల వారి పాలెం,సూరదపేట గ్రామాల్లో శ్రీ వెంకట సాయి డయాగ్నొస్టిక్స్ వైద్యులు ఎన్.వి మోహన్ నాయుడు మరియు వేముల కాంచన రాజ్ వైద్యుల చేత పోసిన వారి పాలెం పంచాయితీ ఇన్చార్జి సిరివెళ్ల శ్రీనివాసరావు, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో రోగుల యొక్క రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు, బిపి, కిడ్నీకి సంబంధించిన పరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు, బరువు, పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.లివర్ కీళ్ల నొప్పులు, దగ్గు, జ్వరం, జలుబు, దీర్ఘకాలిక సమస్యలకు మందులు పంపిణీ చేశారు. ఈ మెడికల్ క్యాంపుకు అనూహ్య స్పందన రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని గ్రామంలోని కూటమి నాయకులు తెలిపారు.పేరే వీరులు, వారి కుమారుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వృధాగా డ్రైనేజీలోకి లీకవుతున్న తాగునీరు

### -అధికారులు చర్యలు తీసుకోవాలి :దాసరి లక్ష్మణరావు





**మొగల్తూరు, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి ):**

పశ్చిమగోదావరి జిల్లా డెల్టా తీరమైన మొగల్తూరు మండలంలో కేపీపాలెం మంచినీటి ప్రాజెక్టు ద్వారా మండలంలో మోడీ, ముత్యాలపల్లి, వారతిప్ప గ్రామాలకు వెళ్లే పైపులైను కొత్త కాయలతిప్ప-మోడీ మధ్యలో పైప్ లైన్ రంధ్రాలు ఏర్పడిడ్రైనేజీలోకి వృధాగా తాగేనీరు పోతుంది. మోడీ గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు దాసరి లక్ష్మణరావు, మరియు మూడు గ్రామాల ప్రజలు ఈ ప్రాజెక్టు పైపులైను నిర్మించి దశాబ్దాల కాలం కావడంతో రంధ్రాలు ఏర్పడి వృధాగా నీరు పోతుంది అని అంటున్నారు.అధికారులు పట్టించుకోని మరమ్మతులు చేయించి మా తీర ప్రాంతాల గ్రామాలకు నీళ్లు ఎద్దడి లేకుండా సరఫరా చెయ్యాలని కోరుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, గంధం పల్లంరాజు




**రాజోలు, ఫిబ్రవరి 27 తెలుగు రాష్ట్రం న్యూస్**

రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో నిర్వహించిన లిక్యాడర్ విత్ లీడర్ అనే కార్యక్రమంలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు రాజు మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

# మార్చి 16 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభ కానున్నాయని వెల్లడించిన

## -జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం ,ఫిబ్రవరి 27 తెలుగు రాష్ట్రం న్యూస్**

జిల్లాలో పదో తర గతి పరీక్షల నిర్వహణ పై శుక్రవారం జిల్లా కలెక్టర్ వివరించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తా రన్నారు పరీక్షలకు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండడంతో మంచి మార్కు లు సాధించేందుకు విద్యా ర్థులు కృషి చేస్తున్నారన్నా రు. ప్రణాళికాబద్ధంగా చదువుతూ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెం చేందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధి అంకితభావంతో కృషి చేయాలన్నారు గతంలో కంటే పదిలో ఉత్తమ ఫలితాలు రాబట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోందని. ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ ప్రణాళిక విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెం చేందుకు ఎంతో దోహదం చేస్తోందన్నారు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవ డంతో పాటుగా ఆహార పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్స రంలో పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక మెరుగైన ఫలితాలు సాధనకు ప్రయో జనకరంగా మారుతుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడతున్నారన్నారు. డిసెంబర్ 6 నుంచి నూరు శాతం పది ఫలితాల కోసం 100 రోజుల ప్రణాళి క పేరిట విద్యార్థులకు ఉ పాధ్యాయులు శిక్షణ ఇస్తు న్నారన్నారు. పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల కు సంపూర్ణంగా సిద్ధమవ్వ డానికి, పబ్లిక్ పరీక్షల కంటే 100 రోజుల ముందు ప్రభుత్వం అమలు చేసే ప్రత్యేక ప్రణాళికే ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం సిలబస్ పూర్తి చేయడం, రివిజన్, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచడం అన్నారు. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు ఒక సబ్జెక్టులో ఉ పాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని. ఈ విధంగా శిక్షణ ఇస్తే మెరు గైన ఫలితాలు సాధ్యపడ తాయన్నారు.దీని ద్వారా వారి ప్రగతిని గుర్తించి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజి స్తున్నార న్నారు. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని షైనింగ్ స్టార్లుగాను గుర్తించి. సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి సంవత్స రాంతం పరీక్షలకు సిద్ధం చేస్తున్నారన్నారు. మహ నీయులను స్ఫూర్తిగా తీసుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగడం ద్వారా కుటుంబంలో చదువుల సిరి ద్వారా కొత్త వెలుగులు నింపవచ్చునన్నారు గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. శ్రమకు తగిన ఫలితాన్ని పొందేందుకు కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. బాగా చదువుకొని ఎదిగితే కుటుంబంతో పాటు గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన తో చదువుపై దృష్టి సారిం చాలని, పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచు కోవాలన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వనరులను సద్వి నియోగం చేసుకోవాలన్నా రు. ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వాటిని ఉపయోగించుకొని షైనింగ్ స్టార్స్ గా ఎదగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వంద రోజుల ప్రణాళిక అమలు తో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలనీ ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేలా విద్యార్థుల్ని సన్నద్ధం చేయాలన్నారు పదో తరగతి పరీక్షలకు సంబంధించి వంద రోజుల ప్రణాళిక అమలుతో నూరు శాతం ఫలితాలను సాధిం చి ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచే యాలని, ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచిం చారు. పదో తరగతి పరీక్షల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో విద్యార్థుల విద్యా బోధనను మెరు గుపరచాలన్నారు. విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించుకొని విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరేందుకు లోతైన ఆలోచన చేయా ల్సిన అవసరం ఉంద న్నారు. అప్పుడే ఆశించిన ఫలితాలు పొందగలుగుతా రన్నారు. ఇష్టపడి నేర్చు కున్న విషయ పరిజ్ఞానం ఎప్పటికీ గుర్తుండిపోతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుకునే ఎంతోమం ది ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైనా ఇష్టపడి చదివితే సబ్జెక్టు అంశాలు గుర్తుంటా యన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనని ఈ పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చది వేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కు లతో ఉత్తీర్ణత సాధించేందు కు కృషిచేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యా యులు అయా సబ్జెక్టులలో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమ య్యే రీతిలో బోధించి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాల ను విద్యార్థులకు సూచించే లా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నా రు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపా ధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. విద్యార్థులకు వచ్చిన ఫలితాలు ఉపాధ్యాయు లపై తల్లిదండ్రులలో గౌరవం పెంపొందేందుకు దోహదపడతాయన్నారు. 10వ తరగతి ఫలితాలలో జిల్లాను ముందంజలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు.

## మూడవ ప్రపంచ తెలుగు మహాసభ వేదిక కిమ్స్ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పి ఏర్పాట్లపై ఇంజినీర్లకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు



**అమలాపురం ,ఫిబ్రవరి 27 తెలుగు రాష్ట్రం న్యూస్:**

తెలుగు భాష ప్రపంచ వ్యాప్తంగా మరింత వ్యాప్తి చెందేలా, యువతలో భాష పై ఆసక్తి పెంపొందేలా ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు శుక్రవారం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో హే లిప్యాడ్ స్థల పరిశీలన, హెలిప్యాడ్ ఏర్పాటు పను లను వేదిక కిమ్స్ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు అధికారుల తో కలిసి పరిశీలించి ఏర్పాట్లపై ఇంజ నీర్లకు పలు సూచ నలు ఆదేశాలు జారీ చేశారు ఈనెల 28 , మార్చి నెల 1 వ తేదీ శని ఆదివారాలలో స్థానిక కిమ్స్ ప్రాంగణంలో నిర్వహించ బోయే 3 వ ప్రపంచ తెలుగు మహాస భలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరి హాజరవు తున్న నేపథ్యం లో పటిష్ట ఏర్పాట్లు గా విస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.రాష్ట్రాల గవర్న ర్లతోపాటుగా పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాలు నుండి అతిరథమహా రథులు, వివిధ రంగాలకు చెందిన సెలబ్రిటీలు వస్తు న్న నేపథ్యంలో కిమ్స్ ప్రాంగణ మునందు సభాస్థలి అతిథి గృహాల ఏర్పాట్లను వారు పరిశీలిం చి అతిథి ఏర్పాట్లు ఎటు వంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించాలని సూచించారు ప్రతి తెలుగు వాడు ఈ మహాసభల విజయానికి తనవంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభ లు విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం మరియు నిర్వహణ కమిటీ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టిందన్నారు.అదేవిధంగా. ప్రత్యేక ఏర్పాట్లను కిమ్స్ ప్రాంగణశీలో జరగవలసిన ఏర్పాట్లపై, చేయవలసిన పనులపై అధికారులు కిమ్స్ ప్రతిని ధులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. సుమా రుగా రెండు రోజులపాటు సుదీర్ఘంగా నిర్వహించే చర్చోపచర్చల్లో ఆతిథుల కు ఆత్మీయ ఆహ్వానం, వసతి ఏర్పా టు, వేదిక వద్దకు తోడ్కొనిరావడం, గౌరవంగా సాగనంపడం తదితర అంశాలపై కిమ్స్ కార్యవర్గానికి అధికారు లకు జిల్లా కలెక్టర్, ఎస్పీ దిశ,నిర్దేశం చేశారు. కోనసీ మ జిల్లాకే తలమానికంగా, కనీవినీ ఎరగనిరీతిలో జరగబోతున్న ఇటువంటి మహోత్తర కార్యక్రమము లో పలువురు భాషాభిమానులు పాల్గొని విజయవం తం చేయాలని ఆయన కోరారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి వైభవాన్ని ప్రద ర్శించడమే ఈ మహాసభల ముఖ్య ఉద్దేశ్య మన్నారు.వేదిక మరియు మౌలిక సదుపాయాలు కల్పన విస్తృత స్థాయి సభల కోసం ఆధునిక సౌకర్యా లతో కూడిన ప్రాంగణం సిద్ధం చేయాలన్నా రు. ప్రతినిధుల కూర్చొనే ఏర్పాట్లు, ధ్వని--దృశ్య వ్యవస్థలు, భద్రతా చర్యలు సమగ్రంగా చేపట్టాలన్నా రు.దేశ విదేశాల నుంచి వచ్చే అతిథుల కోసం వసతి, రవాణా, భోజన సదుపాయాలు సమర్థవం తంగా ఏర్పాటు చేయబడ్డా యన్నారు.ప్రముఖ కవు లు, రచయితలు, పండి తులు పాల్గొనే సాహిత్య సదస్సులు, చర్చావేదికలు ఫలవంతంగా నిర్వహించా లన్నారు.తెలుగు భాషా అభివృద్ధి, భవిష్యత్ దిశలపై చర్చలు, అరుదైన గ్రంథాల ప్రదర్శనలు నిర్వ హిస్తారన్నారు.ఈ కార్య క్రమంలో కలిదిండి రవి కిరణ్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు పులి రామ కృష్ణారెడ్డి డి ఈ అన్యం రాంబాబు ఆర్ అండ్ బి ఇంజనీర్లు జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ బండారు రామ మోహన్ రావు కిమ్స్ ఏవో మోహన్ రాజు కాట్రేనికోన తాసిల్దార్ రవి కిరణ్, స్థాని క తహ సిల్దార్ దివాకర్ తదితరు లు పాల్గొన్నారు



## వి బి జి రామ్ జీ పథకం పై ప్రణాళిక ఎంపీడీవో




**మొగల్తూరు, ఫిబ్రవరి 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి ):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా పేరు మారు మార్చిన విబిజి రామ్ జన సంపాద్నై ఆరు వారాలపై కార్యచరణ ప్రణాళికలను రూపొందించామని ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి తెలిపారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గర్ అజివిక మిషన్ గ్రామీణ (విబిజీ రామ్ జీ) గా కేంద్ర ప్రభుత్వం పేరుమార్చిందన్నారు. గతంలో ఈ పథకం లో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం కేంద్ర నిధులతో పనలు చేపట్టేవారని ప్రస్తుత పథకంలో 30 శాతం రాష్ట్ర శీ. 70 శాతం కేంద్ర నిధులతో కొనసాగుతుందన్నారు. ఈ పథకంలో 100 నుండి 125 రోజులు పాటు జాబ్ కార్డు కలిగిన వారికి పని కల్పించడమే ధ్యేయంగా ఉంటుందన్నారు. గ్రామాల్లోని ప్రతీ ఒక్కరికీ ఈపథకంపై అవగాహన కల్పించేందుకు ఆరు వారాలు పాటు సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయిలో పని చేసిన శ్రామికులకు సన్మాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈపథకంలో పాల్గొనేవారంతా జాబ్ కార్డులు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జేఈ ఆనం ద్, టిఏ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు డ్రెయిన్ పనులకు భూమిపూజ చేసిన సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్



**అమలాపురం, ఫిబ్రవరి 27, తెలుగు రాష్ట్రం న్యూస్**

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని వివిస్సార్ కాలనీ వద్ద ఎంజిఎన్ఆర్ జిఎస్ నిధులనుండి 46 లక్షల రూపాయలతో మేజర్ డ్రెయిన్ మరియు రోడ్డు పనులకు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ భూమి పూజ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మెండు గంగా భవాని, 2వార్డు సభ్యులు జొన్నాడ పల్లాలమ్మ, 3వార్డు సభ్యులు గుత్తుల నాగేంద్ర, వాసంశెట్టి చినబాబు గారు, అనిశెట్టి శ్రీను, కొప్పిశెట్టి కుమార్ బాబూ, పంచాయతీ సెక్రెటరీ ఆర్ ఎస్ ఎస్ సూరపరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇలా జరిగితే.. సెమీస్‌లో భారత్

## పాకిస్థాన్ పోరు ఫిక్స్.. ట్విస్ట్ అదిరిపోలా..?

**ప్రస్తుతం భారత జట్టు చూపు వెస్టిండీస్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌పై నిలిచింది. అయితే, అభిమానులు, నెటిజన్లు మాత్రం భారత్, పాకిస్తాన్ పోరు మరోసారి జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారు. అసలు సెమీస్‌లో ఈ రెండు జట్లు పోటీ పడే ఛాన్స్ ఉందా లేదా అనేది ఓసారి చూద్దాం.. ఫిబ్రవరి 26న జరిగిన కీలక మ్యాచ్‌లో భారత జట్టు జింబాబ్వేపై 72 పరుగుల భారీ విజయం సాధించి టోర్నమెంట్‌లో నిలిచింది. ఈ విజయంతో నెట్ రన్‌రేట్ -0.100కు మెరుగుపడింది. ఇప్పుడు సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌పై గెలవడం భారత్‌కు సరళమైన మార్గం. అయితే అభిమానులు మాత్రం కీలక చర్చకు దారి తీశారు. సెమీస్‌లో భారత్‌కు ప్రత్యర్థి పాకిస్థాన్ అవుతుందా? ఆ అవకాశాలేంటి? అంటూ ఆరా తీస్తున్నారు.**



### సెమీస్‌లో భారత్‌పాకిస్థాన్ ఎలా ఎదురుపడవచ్చు?

ఐసీసీ ప్రపంచకప్ సూపర్-8లో భారత్ వెస్టిండీస్‌పై గెలిస్తే గ్రూప్-ఏలో 3 మ్యాచ్‌లకు 4 పాయింట్లతో రెండో స్థానంలో నిలుస్తుంది (దక్షిణాఫ్రికా వెనుక). అప్పుడు గ్రూప్-బీ టాపర్‌తో సెమీస్ ఆడాల్సి ఉంటుంది.

కానీ, పాకిస్తాన్ గరిష్టంగా తమ గ్రూప్‌లో రెండో స్థానానికే పరిమితం కావొచ్చు. కాబట్టి భారత్ గ్రూప్-ఏ టాప్ చేయకపోతే ఇండో-పాక్ సెమీస్ సాధ్యం కాదు. అంటే, ఇండియా గ్రూప్-ఏలో అగ్రస్థానం దక్కించుకుంటేనే ఈ క్లాసిక్ పోరు సాధ్యం.

### భారత్ గ్రూప్-ఏ టాప్ ఎలా అవుతుంది?

ప్రస్తుతం సౌతాఫ్రికా రెండు మ్యాచ్‌లకు 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.

### భారత్ టాప్ కావాలంటే:

జింబాబ్వే దక్షిణాఫ్రికాను ఓడించాలి.

భారత్ వెస్టిండీస్‌ను భారీ తేడాతో ఓడించి, దక్షిణాఫ్రికా కంటే మెరుగైన నెట్ రన్‌రేట్ సాధించాలి.

అప్పుడు రెండు జట్లకూ 4 పాయింట్లు ఉన్నా, మెరుగైన NRRతో భారత్ టాప్‌కు చేరుతుంది.

### పాకిస్థాన్ సెమీస్‌కు ఎలా అర్హత సాధిస్తుంది?

### గ్రూప్-బీలో మిగిలిన రెండు మ్యాచ్‌లు:

ఇంగ్లాండ్ జం న్యూజిలాండ్ (ఫిబ్రవరి 27)

పాకిస్థాన్ vs శ్రీలంక (ఫిబ్రవరి 28)

### అసలు పరిస్థితి ఏంటి..?

న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌ను ఓడిస్తే, కివీస్‌కు 5 పాయింట్లు వస్తాయి. అప్పుడు పాకిస్థాన్‌కు అవకాశాలు ముగిసినట్లే.

### పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే:

ఇంగ్లాండ్ న్యూజిలాండ్‌ను భారీ తేడాతో ఓడించాలి, తద్వారా కివీస్ నెట్ రన్‌రేట్ గణనీయంగా పడిపోవాలి.

ఆ తర్వాత పాకిస్థాన్ శ్రీలంకను పెద్ద తేడాతో ఓడించి, మెరుగైన NRRతో న్యూజిలాండ్‌ను దాటాలి.

కానీ కివీస్ నెట్ రన్‌రేట్ +3.050గా బలంగా ఉంది. కాబట్టి ఇది పాకిస్థాన్‌కు కఠినమైన పని.

### తుది లెక్కలు..

భారత్ టాప్ ప్లేస్ చేరితేనే ఇండో-పాక్ సెమీస్ సాధ్యం.పాకిస్థాన్ అర్హత సాధించాలంటే అనేక ఫలితాలు అనుకూలంగా రావాలి.

కాబట్టి ఇండో-పాక్ సెమీస్ అవకాశాలు తక్కువైనా, పూర్తిగా ముగిసిపోలేదు. అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఇరగదీశామంటూ ఫోజులు కొడుతున్నారేంది సూర్య..

## ఆ విషయంలో మీరంతా జీరోలే..





ఏకిపారేసిన లిటిల్ మాస్టర్ జింబాబ్వేపై భారీ స్కోర్ సాధించినా.. దానిని భారీ తేడాతో కాపాడు కోవడంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. దీంతో సూర్య చేసిన కొన్ని తప్పులు కూడా ఇప్పుడు టీమిండియా పాలట శాపమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ దారుణంగా విమర్శలు గుప్పించారు. చెన్నై వేదికగా జింబాబ్వేతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 72 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి నప్పటికీ, జట్టు బౌలింగ్ ప్రణాళికలపై మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నెట్ రన్ రేట్ అత్యంత కీలకంగా మారిన సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తీసుకున్న నిర్ణయాలను ఆయన తప్పుబట్టారు.

### దూబేతో బౌలింగ్.. కొంపముంచిందా..?

ఈ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. అందరూ భారత్ భారీ నెట్ రన్ రేట్‌తో విజయం సాధిస్తుందని ఆశించారు. అయితే, ఐదుగురు ప్రధాన బౌలర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కెప్టెన్ సూర్య శివం దూబె చేత బౌలింగ్ చేయించడం చర్చనీయాంశమైంది. దూబే తన మొదటి ఓవర్లోనే 26 పరుగులు సమర్పించుకున్నా, తిరిగి అతనికి చివరి ఓవర్ ఇచ్చారు. ఆ ఓవర్లో కూడా 20 పరుగులు రావడంతో, దూబె కేవలం రెండు ఓవర్లలోనే 46 పరుగులు సమర్పించుకున్నాడు.

### గవాస్కర్ విమర్శలు..

సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలను 'గల్లీ క్రికెట్' తరహాలో ఉన్నాయని గవాస్కర్ విమర్శించారు. 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే దూబేతో పదే పదే బౌలింగ్ చేయించడం వల్ల నెట్ రన్ రేట్ పెంచుకునే సువర్ణావకాశాన్ని భారత్ కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. జింబాబ్వేను 120 పరుగుల లోపే ఆలౌట్ చేసి ఉంటే, వెస్టిండీస్ కంటే మెరుగైన నెట్ రన్ రేట్ భారత్‌కు లభించేదని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రతీక, హర్మన్ మెరిసినా..

## ఆస్ట్రేలియా మహిళల చేతిలో ఓటమే

## వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా

హోబర్ట్: ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్‌ను చేజిక్కించుకొని రికార్డు నెలకొల్పిన భారత మహిళలజట్టు వన్డే సిరీస్‌ను చేజార్చుకుంది. తొలి వన్డేలో 6వికెట్ల తేడాతో ఓడిన భారతజట్టు.. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో 5వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో మరో వన్డే మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజార్చుకుంది. ఓపెనర్ ప్రతీకా రావల్(52), హర్మన్‌ప్రీత్ కౌర్(54)లు కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ఆసీస్ ముందు 252 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. ఆ లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేధించింది. జార్జియా వోల్(101) సెంచరీకి తోడు ఫొబే లిచ్‌ఫీల్డ్(80) అర్ధ సెంచరీతో రాణించారు. దీంతో ఐసిసి వన్డే విశ్వవిజేత భారత మహిళలజట్టు తొలి విదేశీ పర్యటనలోనే వన్డే సిరీస్ చేజార్చుకుంది. గత ఏడాది వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. ఈసారి మాత్రం ఆ స్థాయి ప్రదర్శనను కనబర్చలేకపోయింది. ఆరంభంలోనే అలీసా హీలీ(6)ని కశ్వీ గౌతమ్(2/47) బౌల్డ్ చేసి బ్రేకిచ్చినా.. ఫొబే లిచ్‌ఫీల్డ్(80), జార్జియా వోల్(101)లు రాణించి భారత బౌలర్లను నిలువరించారు. దూకుడుగా ఆడిన వీరిద్దరూ అర్ధ శతకాలతో లక్ష్యాన్ని కుదించారు. లిచ్‌ఫీల్డ్ ఔటైనా.. జోరు తగ్గించని వోల్ సెంచరీతో కతం తొక్కింది. కశ్వీ గౌతమ్ ఓవర్లో వోల్ వెనుదిరిగినా.. బేత్ మూనీ(31).. అష్లీ గార్డ్‌నర్(19 నాటౌట్)లు మిగతా పని ముగించారు. తొలుత ఓపెనర్లు స్మృతి మంధాన(31), ప్రతీకా రావల్(52)లు అర్ధ సెంచరీలతో మెరిసినా.. ఆస్ట్రేలియా బౌలర్లు ఒత్తిడిలో పడేశారు. ధాటిగా ఆడుతున్న మంధానను అష్లీ గార్డ్‌నర్ బౌల్డ్ చేయడంతో.. టీమిండియా 78పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. జెమీమా రోడ్రిగ్స్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగడంతో.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(54) సమయోచితంగా ఆడింది. 98పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన దశలో ప్రతీకతో, అమన్‌జోత్ కౌర్(13), రీచా ఘోష్(22), కశ్వీ గౌతమ్(25)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పింది. మేగన్ షట్ ఓవర్లో హర్మన్‌ప్రీత్ వెనుదిరగడంతో స్కోర్‌బోర్డు నిలిచింది.. ఆఖర్లో క్రాంతి గౌడ్(19), వైష్ణవీ శర్మ(10 నాటౌట్)లు బ్యాట్ ఝుళిపించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 251కే పరిమితమైంది. ఆసీస్ బౌలర్లలో గార్డ్‌నర్, అలనా కింగ్ రెండేసి వికెట్లతో రాణించారు. నామమాత్రపు మూడో వన్డే మార్చి 1న హోబర్ట్‌లో జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జార్జియా వోల్‌కు దక్కింది.



స్కోర్‌బోర్డు...

ఇండియా మహిళల ఇన్నింగ్స్: ప్రతిక రావల్ (రనౌట్)సథర్లాండ్/బెత్ మూనీ 52, మంధాన (బి)గార్డినర్ 31, రోడ్రిగ్స్ (సి)మూనీ (బి)సథర్లాండ్ 11, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి)లిచ్‌ఫీల్డ్ (బి)స్కట్ 54, దీప్తి శర్మ (సి)క్యారీ (బి)కింగ్ 1, అమన్‌జ్యోత్ (సి)మూనీ (బి)క్యారీ 13, రీచా ఘోష్ (ఎల్‌బి)కింగ్ 22, కశ్వీ గౌతమ్ (బి)గార్డినర్ 25, క్రాంతి గాడ్ (సి)మూనీ (బి)సథర్లాండ్ 19, శ్రీచరణి (నాటౌట్) 0, వైష్ణవి శర్మ (నాటౌట్) 10, అదనం 13. (50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 251పరుగులు. వికెట్ల పతనం: 1/78, 2/98, 3/100, 4/103, 5/130, 6/162, 7/217, 8/241, 9/241 బౌలింగ్: స్కట్ 9-1-46-1, బ్రౌన్ 6-0-31-0, గార్డినర్ 10-1-39-2, క్యారీ 8-0-55-1, సథర్లాండ్ 7-0-37-2, కింగ్ 10-1-41-2.

ఆస్ట్రేలియా మహిళల ఇన్నింగ్స్: హీలీ (బి)కశ్వీ గౌతమ్ 6, లిచ్‌ఫీల్డ్ (బి)క్రాంతి గాడ్ 80, జార్జియా వోల్ (సి)శ్రీచరణి (బి)కశ్వీ గౌతమ్ 101, బెత్ మూనీ (సి)రీచా ఘోష్ (బి)దీప్తి శర్మ 31, సథర్లాండ్ (సి)హర్లిన్ (బి)దీప్తి 10, గార్డినర్ (నాటౌట్) 19, మెక్ గ్రాత్ (నాటౌట్) 0, అదనం 5. (36.1ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 252పరుగులు. వికెట్ల పతనం: 1/21, 2/140, 3/222, 4/223, 5/248 బౌలింగ్: కశ్వీ గౌతమ్ 9-0-47-2, క్రాంతి గాడ్ 8-0-54-1, వైష్ణవి శర్మ 4-0-34-0, శ్రీచరణి 4.1-0-41-0, దీప్తి శర్మ 5-0-32-2, అమన్‌జ్యోత్ 6-0-42-0.

# ఇదే రిథమ్‌ను కొనసాగించండి: సచిన్ తెందూల్కర్

**టీ20 వరల్డ్‌కప్.. సూపర్-8లో భాగంగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ప్రదర్శనపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ ఆనందం వ్యక్తంచేశారు. భారతజట్టు ఇదే రిథమ్‌ను కొనసాగించాలన్నారు. 'కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా సత్తా చాటింది. 256 పరుగులు చాలా పెద్ద స్కోర్. ప్రస్తుత ప్రపంచకప్‌లో ఇదే అత్యధికం. భారత జట్టు బాగా ఆడింది. టీమ్‌ఇండియా ఇదే రిథమ్‌ను కొనసాగించాలి. ఈ టోర్నమెంట్‌లో చక్కటి ప్రదర్శనలు చేసిన జింబాబ్వేకు అభినందనలు' అని సచిన్ ఎక్స్ వేదికగా స్పందించారు.**

సూపర్-8లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోయిన భారత్ తన సెమీస్ అవకాశాలను కాస్త సంక్లిష్టం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా జింబాబ్వేతో పోరులో పైచేయి సాధించి తన ఆశలు సజీవంగా నిలుపుకొంది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ (Abhishek Sharma) (55), హార్దిక్ పాండ్య (Hardik Pandya) (50*), తిలక్ వర్మ (Tilak Varma) (44*) రాణించారు. ముఖ్యంగా తిలక్ వర్మ 275 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు రాబట్టాడు. ఇషాన్ కిషన్ (Ishan Kishan) (38), సూర్యకుమార్ యాదవ్ (Suryakumar Yadav) (33) ఫర్వాలేదనిపించారు. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ (Arshdeep Singh) సత్తా చాటాడు. నాలుగు ఓవర్లలో 24 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు.

### మా నాన్న వెస్టిండీస్ బ్యాటర్లను శపించాడు: టీమ్‌ఇండియా క్రికెటర్

సూపర్-8లో భాగంగా టీమ్‌ఇండియా ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి.. భారత్ సెమీస్‌కు దూసుకుపోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# గంభీర్ జర జాగ్రత్త.. ఈ పొరపాటు రిపీటైతే..

**సెమీస్ చేరకుండానే ఇంటికి..? టీమిండియా వర్సెస్ వెస్టిండీస్ జట్టు మార్చి 1న తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఇరుజట్లకు ఎంతో కీలకంగా మారింది. ఎందుకంటే గెలిచిన టీం సెమీస్ చేరుకుంటుంది. ఓడిన జట్టు సెమీస్ రేసు నుంచి తప్పుకుంటుంది. దీంతో ఇప్పుడు అందరి ఆసక్తి ఈ మ్యాచ్‌పైనే నిలిచింది. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 దశలో జింబాబ్వేపై ఘన విజయం సాధించిన భారత్ సెమీఫైనల్ రేసులో మళ్లీ దూసుకొచ్చింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగులు చేసి టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక స్కోర్ నమోదు చేసింది. ప్రతిగా జింబాబ్వేను 184 పరుగులకే పరిమితం చేసింది.**

ఈ విజయం తర్వాత భారత్‌కు సెమీఫైనల్ చేరే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఒక్క చిన్న తప్పిదం కూడా టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదాన్ని తెస్తుంది. ముఖ్యంగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్ లో సూర్యకుమార్ బౌలింగ్ యూనిట్ ను సక్రమంగా వాడుకోవడంలో విఫలమయ్యాడు. దుబేను వాడుకోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. కేవలం 2 ఓవర్లతో మ్యాచ్ పరిస్థితి మారిపోతుంది.

### భారత్ సెమీఫైనల్‌కు ఎలా చేరుతుంది?



గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు రెండో స్థానం కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. మార్చి 1న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ రెండు జట్లు తలపడనున్నాయి. భారత్‌కు ఇప్పుడు ఒకే ఒక్క మార్గం ఉంది. వెస్టిండీస్‌పై తప్పక గెలవాలి. ఏ తేడాతోనైనా విజయం సాధిస్తే భారత్ 4 పాయింట్లతో గ్రూప్‌లో రెండో స్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. వెస్టిండీస్‌కు కూడా ఇదే పరిస్థితి. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టు ఖాతాలో కూడా 2 పాయింట్లే ఉన్నాయి. కాబట్టి ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటి పోరుగా మారింది. గెలిచిన జట్టు సెమీఫైనల్ టికెట్ దక్కించుకుంటుంది.

### టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ జం వెస్టిండీస్..

టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్, వెస్టిండీస్ మధ్య ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో వెస్టిండీస్ 3 మ్యాచ్‌లు గెలిచింది. భారత్ ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది.

భారత్ వెస్టిండీస్‌పై సాధించిన ఏకైక విజయం 2014లో నమోదైంది. 2016లో జరిగిన చివరి ఎదురెదురులో సెమీఫైనల్ మ్యాచ్‌లో వెస్టిండీస్ భారత్‌ను ఓడించింది. కాబట్టి ఈసారి భారత్‌కు పాత ఓటమికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం కూడా ఉంది.

### చిన్న తప్పుతో భారీ మూల్యం..

భారత్ జింబాబ్వేపై భారీ విజయం సాధించి నెట్ రన్ రేట్ మెరుగుపరుచుకున్నప్పటికీ, వెస్టిండీస్ మ్యాచ్‌లో ఓటమి ఎదురైతే అన్ని ప్రయత్నాలు వృథా అవుతాయి. కాబట్టి టీమిండియా పూర్తి దృష్టి, ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యంతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే సెమీఫైనల్ కల సాకారం అవుతుంది. లేనిపక్షంలో టోర్నీ ముగుస్తుంది.

## రిసెప్షన్ కు ప్రధాని మోడిని ఆహ్వానించిన విరోష్ జంట





హైదరాబాద్ : హైదరాబాద్‌లో మార్చి 4 న జరగనున్న రిసెప్షన్‌కు మోడిని విరోష్ జంట ఆహ్వానించింది. భారత ప్రధాని నరేంద్రమోడిని విజయ్, రష్మిక కలిసిన ఫొటోలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ రిసెప్షన్ కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి అమిత్ షాతో పాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులను విరోష్ జోడీ ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని తాజ్ హోటల్ ఈ వేడుకకు వేదిక కానుంది. ఫిబ్రవరి 26న ఉదయ్‌పుర్‌లో విజయ్, రష్మికల వివాహం జరిగిన విషయం తెలిసిందే.



## అమిత్ షాను రిసెప్షన్‌కు ఆహ్వానించిన కొత్త జంట

తెలుగు చిత్రసీమలో మరో ప్రేమ జంట వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న మూడు ముళ్లు, ఏడు అడుగులతో ఒకటయ్యారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా, ఒకప్పటి రాచరికపు వైభవాన్ని తలపించే ప్యాలెస్‌లో నిన్న వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగింది. ఇరు కుటుంబాల ఆచారాల ప్రకారం, రెండు భిన్న సంప్రదాయాల్లో జరిగిన ఈ వేడుకలో ఉదయం 10 గంటల శు భముహూర్తానికి రష్మిక మెడలో విజయ్ మూడు ముళ్లు వేశాడు.

## కళ్యాణ్‌రామ్‌తో అనిల్ రావిపూడి

వచ్చే ఏడాది సంక్రాంతికి మళ్లీ కొత్త సినిమాతో బరిలోకి దిగబోతున్నట్లుగా దర్శకుడు అనిల్ రావిపూడి ప్రకటించారు. మల్టీస్టారర్లతో హిట్లు కొడుతున్న ఈ దర్శకుడు తాజాగా మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ సంక్రాంతికి చిరంజీవి, వెంకటేష్‌తో తీసిన 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకుంది. వచ్చే ఏడాది కళ్యాణ్‌రామ్, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా తీయనున్నట్లుగా అనిల్ రావిపూడి ప్రకటించారు. త్వరలోనే మిగతా వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. కళ్యాణ్‌రామ్‌తో కలిసి అనిల్ రావిపూడి తీసిన సినిమా 'పటాస్' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.




## అందగత్తెను పట్టించుకోని అదృష్టం!

ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది.

ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే.

ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ - సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.



## సంజయ్ దత్‌తో నారా లోకేశ్ భేటీ

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ముంబై పర్యటనలో భాగంగా బాలీవుడ్ దిగ్గజ నటుడు సంజయ్ దత్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ఇరువురూ ఆసక్తికర చర్చలు జరిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడమే లక్ష్యంగా ఈ భేటీ సాగింది. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సరికొత్త 'ఫిలిం సిటీ'ని ఏర్పాటు చేసే అవకాశాలపై సంజయ్ దత్‌తో లోకేశ్ చర్చించారు. ఏపీలో ఉన్న సహజ సిద్ధమైన లోకేషన్లు, షూటింగ్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని ఆయన వివరించారు. దీనివల్ల స్థానిక కళాకారులకు ఉపాధి దొరకడమే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. సినిమా షూటింగ్‌ల కోసం నిర్మాతలు ఎదుర్కొనే అనుమతుల సమస్యను పరిష్కరించేందుకు 'సింగిల్ విండో' విధానాన్ని తీసుకురానున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఈ విధానం ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేయడం వల్ల నిర్మాతల సమయం, ఖర్చు ఆదా అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఏపీని దేశంలోనే అత్యుత్తమ షూటింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు.పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణలో భాగంగానే వినోద రంగాన్ని కూడా ఏపీలో బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే లోకేశ్ బాలీవుడ్ ప్రముఖులను కలుస్తూ రాష్ట్రంలోని వనరులను, అవకాశాలను వారికి వివరిస్తున్నారు.



## 'స్పిరిట్' తొలి టిక్కెట్ రూ.10 వేలు



మాతంగి వ్యవస్థపై చెన్నెబోయిన చిన వెంకటస్వామి సమర్పించు 8?ష్ట్ర వండర్ సినిమా బ్యానర్‌పై తెరకెక్కిన సినిమా 'స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' త్వరలో విడుదల కానుంది. ఈ చిత్ర యూనిట్‌కు ప్రోత్సాహకంగా దర్శకుడు, కథానాయకుడు తరుణ్ భాస్కర్ తొలి టిక్కెట్‌ను రూ.10 వేలకు కొనుగోలు చేశారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన నర్సమ్మ తనకున్న అభిమానంతో ఈ సినిమా తెరకెక్కించటం చాలా అభినందనీయమని తరుణ్ భాస్కర్ అభినందించారు. రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీను, జూనియర్ రాజశేఖర్, ప్రేమకథా చిత్రం సైదులు, జబర్దస్త్ గడ్డం నవీన్, నాగ్‌తేజ్, చిట్టిబాబు తదితరులు ప్రధాన తారాగణం. రమ్య, ప్రియ, మహతి నూతన పరిచయం. రాయలసీమ ప్రాంతంలో నేటికీ కొనసాగుతున్న మాతంగుల జీవన విధానంపై ఈ సినిమాను తీశామనీ, గ్రామాల్లో పెత్తందారులు సాగించే దురాగతాలను కళ్లకు కట్టినట్లుగా ఈ సినిమాలో చూపించామని నిర్మాత చెన్నెబోయిన వెంకట నర్సమ్మ తెలిపారు.

## హీరో విజయ్‌కి భారీ షాక్...


### విడాకులకు దరఖాస్తు చేసిన భార్య సంగీత



తమిళ సూపర్‌స్టార్, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ (టీవీకే) అధినేత దళపతి విజయ్‌కి వ్యక్తిగత జీవితంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. 25 ఏళ్ల తమ వైవాహిక బంధానికి ముగింపు పలకాలని కోరుతూ ఆయన భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. భర్త విజయ్ తనకు నమ్మకద్రోహం చేశారని ఆరోపిస్తూ ఆమె ఈ పిటిషన్ దాఖలు చేయడం తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతోంది. సంగీత దాఖలు చేసిన పిటిషన్‌ను చెంగల్‌పట్టు ఫ్యామిలీ కోర్టు విచారణకు స్వీకరించింది. భర్త విజయ్‌కు ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని, 2021లో ఈ విషయం తాను గుర్తించినట్లు ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో, ఏప్రిల్ 20వ తేదీన వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని విజయ్‌కి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. 1999 ఆగస్టులో విజయ్, సంగీత వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే, గత కొంతకాలంగా వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా విజయ్ రాజకీయ పార్టీని ప్రకటించిన తర్వాత జరిగిన కార్యక్రమాల్లో సంగీత కనిపించకపోవడంతో ఈ పుకార్లకు మరింత బలం చేకూరింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం... వివాహేతర సంబంధంపై నిలదీయగా, దానికి ముగింపు పలుకుతానని విజయ్ హామీ ఇచ్చినా నిలబెట్టుకోలేదని సంగీత ఆరోపించారు. ఇటీవల తమిళనాడు బీజేపీ నేత నయనార్ నాగేంద్రన్ సైతం.. విజయ్, నటి త్రిషతో బంధం నుంచి బయటకు వస్తేనే రాజకీయాలు అర్థమవుతాయని వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, ఈ విడాకుల వ్యవహారంపై విజయ్ లేదా ఆయన ప్రతినిధుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## సముద్రపు దొంగ నిధి పెట్టెతో మనసు దోచిన గ్లోబల్ ఐకన్

ఆ డ్రెస్ వెనుక అర్థం ఉంది. ప్రియాంక ఈ ఎల్లో సారీ-గౌన్ ధరించడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. ఇది పైరేట్ థీమ్ కి సంబంధించిన  సముద్రపు దొంగ నిధి పెట్టెతో మనసు దోచిన గ్లోబల్ ఐకన్ ప్రియాంకా చోప్రా తన లేటెస్ట్ హాలీవుడ్ మూవీ -ది బ్లఫ్- ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉంది. ఈ ప్రచార కార్యక్రమంలో యాంజెల్ ని తలపించేలా ఎల్లో సారీ-గౌన్ లుక్ తో ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఈ లాంగ్ గౌనులో పీసీ ఎంతో ముగ్ధ మనోహరంగా ఉంది. చేతిలో ఉన్న ఆ చిన్న ట్రెజర్ చెస్ట్ (నిధి పెట్టె) బ్యాగ్ అంతకంటే ఎక్కువ చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించిన ఆసక్తికరమైన వివరాలు పరిశీలిస్తే ఈ బ్యాగ్ ఖరీదు అక్షరాలా ఆరు లక్షలు. ఈ బ్యాగ్ అమెరికన్ లగ్జరీ బ్రాండ్ జుడిత్ లీబర్ కు చెందింది. జుడిత్ విభిన్న ఆకృతుల్లో హ్యాండ్‌బ్యాగులు తయారు చేయడంలో ప్రసిద్ధి. దీని అసలు ధర 7,295 డాలర్లు. మన భారతీయ కరెన్సీలో దీని విలువ సుమారు రూ.6,63,623. ఇది చూడటానికి ఒక చిన్న నిధి పెట్టెలా ఉంటుంది. దీనిపై ఖరీదైన స్ఫటికాలు, రంగురంగుల రత్నాలు, ఇత్తడి ) హ్యాండిల్ ఉన్నాయి. దీనికి గుండె ఆకారంలో ఉండే ఒక చిన్న తాళం కూడా ఉండటం విశేషం. ప్రియాంక ఈ ఎల్లో సారీ-గౌన్ ధరించడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. ఇది పైరేట్ థీమ్ కి సంబంధించిన లుక్. ది బ్లఫ్ సినిమాలో ప్రియాంక ఎర్సెల్ బోడెన్ (బ్లడీ మేరీ) అనే ఒక శక్తివంతమైన సముద్రపు దొంగ పాత్రలో నటించింది. అందుకే ఆ పాత్రకు గుర్తుగా ఒక ట్రెజర్ చెస్ట్ బ్యాగ్‌ని ఎంచుకుంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339